Reg. No. 1118. విడివత్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA. MADRAS. MONDAY. 6-3-1944 No 282

జాతీయ నాయకులను విడుదల చేయాలి

భారతవాణిజ్యమండలి తీర్మానం

శాసనసభానుమతి లేనిది ఆసియా సైనిక శాఖా ఖర్చులను ఇండియా ప్రభుత్వం భరింపరాదని హెచ్చరిక

ఢిల్లీ, మార్చి 4:—

భారతవాణిజ్యసంఘముల ఫెడరేషను కుమారరాజా సర్ ముత్తయ్యచెట్టిగారి అధ్యక్షతను సమావేశమయినపుడు మొదటితీర్మానము అధ్యక్షులు ప్రతిపాదించగ అంగీకరించబడెను. రాజకీయనాయకులను యింకను నిర్బంధమునం దుంచేనందులకు విచారించుచు, జాతీయనాయకులను విడుదలచేసి కేంద్రమున జాతీయ ప్రభుత్వం స్థాపించినచో యుద్ధానంతర సమస్యలందు ఇండియా ఉపయుక్తమగు రీతి పాల్గొనుటకు వీలుండునని, ఆ తీర్మానమునందు గలదు.

సైనిక వ్యయం

కేంద్ర శాసనసభ అనుమతిలేనిది ఆసియా ఆగ్నేయ సైనికశాఖా ఖర్చులను ఏమాత్రం ఇండియాప్రభుత్వం భరించరాదని వేరొక తీర్మానంగూడ అధ్యక్షులు ప్రతిపాదించగ అంగీకరించబడెను.

ఇండియాకు ఇంగ్లాండులో పౌనుల రూపమున నున్న ఋణమొత్తమును ఇండియా పరిశ్రమల అభివృద్ధి చేయుటకే వినియోగించాలి. రిజర్వుబ్యాంకుచట్టం సవరించి డాలరునిధికూడ సదరు బ్యాంకులో నుంచాలి.

15 సం॥ల పరిశ్రమల స్కీము

భారతపారిశ్రామికులు తయారుచేసిన 15 సం॥ల పరిశ్రామికవిధానమును బలపరచుచు, ప్రభుత్వంవారు ఆపద్రతులను ఆర్థికవిధానం అనుసరించవలెనని కోరబడెను.

సర్కారుగారు యీ పారిశ్రామిక విధానంగూర్చి ముచ్చటించుచు, ఈసభవారు దాని వివరములన్ని సమగ్రంగా పరిశీలించి నిర్ణయించుటకు వ్యవధి లేకపోయిన దనియు, కాని అది గొప్పవారిని యింకను గొప్పవారిగను, పేదవారిని యింకను పేదవారుగ చేయునట్టి స్కీముకాక, లేనివారికి సంపదకలుగజేయుట కుద్దేశింపబడినదని అంగీకరించుచున్నారనియు, దానికి ప్రభుత్వ సహాయం ఎంతయుండునో తెలియదు, కాన సాగించుట వీలులేదనియు, ఇండియాలో ప్రతివ్యక్తి కనీసాదాయం నిర్ణయించి, డబ్బు అందరికి సరిగా పంచిపెట్టాలన్నచో ధరలకంట్రోలుగూడ అవసరంగాన, ప్రభుత్వతోడ్పాటులేనిది కొనసాగదనియు, చెప్పిరి.

ఆహారసమస్య

సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు ఆహారసమస్య గూర్చి మాట్లాడుచు, దేశరక్షణ, కార్యములతోబాటు ఆహారసప్లయి బాధ్యతకూడ ముఖ్యమయిన దేనియు, ఇటి పరిస్థితులు ఇంగ్లాండు అమెరికాలకు సరిగ ప్రభుత్వమువారు తెలుపకుండుట శోచనీయమనియు తెలిపిరి. ఇండియా నుండి ఆహారధాన్యముల ఎగుమతి నిలిపివేసి, ఇక్కడున్న సైన్యానికి కావలసిందంతా బయటనుండి తెప్పించి; రేపటు మూడేండ్ల వరకు మంచి ధరలిస్తామని చెప్పి రైతులచే పంటలెక్కువ చేయించి; కేవలం భారతీయులనే ధాన్యంపంపకంశాఖయందు నియమించి లోటు రాష్ట్రాలకు తగినంత మంచి న్యాయ సప్లయిచేసే హామీయివ్వాలని సూచించి ఆహార శాఖవారుప్పట్టమయిన మంచి విధానమనుసరించినచో వర్తకసంఘంవారు దాని నమలు జరుపలేక తోడ్పడెదరనిరి. బెంగాలుకి వివిధరాష్ట్రములవారు విదేశములందున్న భారతీయులుగూడ తోడ్పడిన విధంగూడ్డే ఇండియా అంతా ఒకదేశం ఐకమత్యం గలదని రుజువు కాగలదనిరి.

బెంగాలులో నిజస్థితిని బయటకు తెలుపకుండ పత్రికల నోరుమూసిరనియు, బండ్లుపడవలు వాగనులు లేక చాలబాధ కలిగిన దనియు, సర్ ఎ. హెచ్. గజ్నవిగారు తెలిపిరి. ఇంగ్లాండులో ముఖ్యాహారపదార్థములగు గోధుమలు పిండి లేమను చేయలేదనియు, ఇండియాలో ముందుగబియ్యమే లేమను చేయుట పొరబాటనియు చెప్పిరి. మరికొందరు సభ్యులు బలపరచిన పిమ్మట, "తిరిగి బెంగాలు వంటి గుర్తిత ఇండియా అంతట గలుగకుండుటకై, సైనికుల ఆహారపదార్థములన్నియు బయట దేశాల నుండి తెప్పించుకోవాలని" కోరు తీర్మానము అంగీకరించబడెను.

యుద్ధప్రమాదం భీమా

"యుద్ధం మిత్రమండలికి అనుకూలంగా మారినందునను, యుద్ధప్రమాదం భీమా నిధి 31-3-44 తేదీ సరికి 16 కోట్లు పేరుకున్నందునను, దానికి క్లెయిములు తక్కువగ నుండుటచేతను, 8 వాయిదాలు కట్టిన వారికద్దవసూలు చేయరాదనియు, 1945 మార్చి 31 వరకు భీమా అమలునం దుంచాలనియు, రేటు నూటికి $\frac{1}{8}$ అణాగా తగ్గించాలనియు కోరుచు తీర్మానించబడెను.

సివిలువిమానం సర్వీసు

ఇండియాలో విమాన యానపు సర్వీసుల అభివృద్ధి భారతీయ వాణిజ్యసంఘముల సంప్రదింపులతో చేయాలనియు, దేశంలో రవాణాలు చేయు సర్వీసులన్ని భారతీయ కంపెనీలకే నుత్తయిచ్చి, విదేశపు కంపెనీలకు యీ దేశపు విమానాశ్రయములలో అవకాశములిచ్చినచో ఆయా దేశములలో ఇండియా కంపెనీలకు అట్టి అవకాశములు పుచ్చుకోవాలనియు, విదేశపు కంపెనీల విమానాలు ఇండియాలో రవాణాలు నడుపరాదనియు, కోరుచు వేరొక తీర్మానం గావింపబడెను.

యు. కె. సి. సి.

బ్రిటిషువర్తకసంఘమగు యు. కె. సి. సి. యొక్క ఇండియాలోని వ్యాపారంగూర్చి నిరుటిసభలో సూచించిన అనుమానాలన్ని నిజమయినట్లు బ్రిటిషు పార్లమెంటుకి దాఖలుచేయబడిన పబ్లికు అకౌంట్సుకమిటీ నివేదికవలన తెలిసెను. కనుక దీనివ్యవహారములవలన భారతీయ వర్తకవాణిజ్యసంఘముల హక్కులకు, ముఖ్యంగా యుద్ధానంతర విదేశవ్యాపార వ్యవహారములందు భంగం కలుగకుండా ఇండియా ప్రభుత్వంవారు కోపాడాలని యీసభవారు కోరుచున్నారు.

రాతిసిబ్బెన్లు ఉత్పత్తి తగ్గుచున్నందున ఎగుమతి నిలిపేసి, గనులపనివారికి యెక్కువ సౌకర్యములిచ్చి, క్రొత్తగనులను త్రవ్వించుటకు ఏర్పాటులుచేసి, బొగ్గు పరిశోధన బోర్డునొకదాని స్థాపించి ఉత్పత్తిని ఎక్కువ చేయాలని కోరుచు వేరొక తీర్మానం గావించబడెను.

"అఖిలభారతకిసాన్ సభను ఏ నిమిషమైనా ఆపవచ్చు"

సమావేశకర్తలకు జిల్లా అధికారుల హెచ్చరిక

అంటువ్యాధుల వ్యాప్తి కవకాశము కలుగునని వైద్యాధికారుల భయం

ఊళ్లో లారీలతో సంచారం, బస్సుల్లో ప్రయాణం నిషేధం

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, మార్చి 5:—బెజవాడలో జరుగబోవు అఖిల భారత కిసాన్ మహానభలు వలంటీయరు గానీ, సమావేశకర్తలు గానీ ఈ నెల 9 తేదీ నుంచి కర్రలు, లాఠీలేవీన్నీ పట్టుకుని తిరుగరాదంటూ కృష్ణాజిల్లా మేజస్ట్రేటుగారు నిషేధపు ఉత్తరువును జారీచేశారు.

కిసాను మహానభకు వచ్చేప్రతినిధులూ, ప్రేక్షకు లెవ్వరుగానీ 8 వ తేది నుంచి కర్రలతో బస్సులలో ప్రయాణం చేయరాదని కూడా జిల్లామేజస్ట్రేటుగా రుత్తరువుచేశారు. ఈ ఉత్తరువు జిల్లా అంతకూ వర్తిస్తుంది.

కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంటున్నూ, డిప్యూటి సూపరింటెండెంటున్నూ, బెజవాడ మునిసిపల్ కమిషనరు, హెల్తుఆఫీసరుగార్లు కిసానుసభ జరిగే ప్రదేశాన్ని పరిశీలించి, ఆహ్వానసంఘం తరఫున శ్రీయుతులు పుచ్చలపల్లి సుందరయ్య, వి. పంకట్రామశాస్త్రి, సి. వాసుదేవరావు, కె. నారాయణరావుగార్లతో మాట్లాడారు.

బెజవాడలో కలరా పరిస్థితి

మహాసభకు చేయబడిన ఏర్పాట్లను గురించి సమావేశకర్తలు అధికారులకు తెలియజేశారు. బెజవాడలో కలరావ్యాపించి వున్నదనిన్నీ, ప్రస్తుతం కొంతవరకు తగ్గివున్నదనీ, కిసానుసభకుగాను ఎక్కువ జనసమూహాలు రావటంచేత కలరావ్యాప్తి అధికం కావచ్చుననీ, ఇతరజిల్లాలకు కూడా వ్యాపించవచ్చుననీ మునిసిపల్ హెల్తు ఆఫీసరుగారు చెప్పారు.

ఆరోగ్యశాఖాధికారి సలహానుసరించి మహాసభకు అవసరమైన ఏర్పాట్లు యావత్తూ చేయగలవారమని సమావేశకర్తలు అధికారులతో చెప్పుకున్నారు.

'ఏ నిమిషమైనా సభ ఆపివేయబడవచ్చు'

ఆరోగ్య కారణాలవల్ల, ప్రభుత్వంవారికి అవసరమని తోచినట్లయితే, ముందుగా తెలియచేయకుండగనే ఏ నిమిషమైనను మహాసభను ప్రభుత్వంవారు ఆపివేయవచ్చునని జిల్లా సూపరింటెండెంటుగారు సమావేశకర్తలను హెచ్చరించినట్లుకూడా తెలిసింది.

కర్రలు, లాఠీలు అధికారుల స్వాధీనం

కర్రలు, లాఠీలను జిల్లామేజస్ట్రేటు నిషేధించినందున, ఆహ్వానసంఘం వారివద్దవుండేకర్రలు, లాఠీలు యావత్తూ తమవశం చేయవలసిందని సూపరింటెండెంటుగారు సమావేశకర్తలను కోరారు. సమావేశకర్తలు ఇందుకు సమ్మతించారు. సభ ముగిసింతరువాత ఈ కర్రలను తిరిగి యిచ్చివేస్తామని సూపరింటెండెంటుగారు చెప్పారు.

జండాకర్రల నిబంధన

జండాకర్రలు కూడా ఒకగజానికి పైగా పొడుగుగాని, అర అంగుళం కంటెమందమైనవిగాని వుండరాదని పోలీసుసూపరింటెండెంటుగారు ఆజ్ఞాపించారు.

ఇంట్లో వాడుకునే వక్కలపై డ్యూటీ

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి, 4:—

ఇంట్లో వాడుకకు అవసరమైన వక్కలమీద, ఇంటివాడుక పొగాకు పైవలెనే పన్నువిధింపు వుండదని తెలియవచ్చింది.

ఈ మినహాయింపుకాగా, వక్కలపై 2 కోట్లరూపాయలు, తేయాకు మీద 1 కోటికిపైగా, కాఫీమీద 1 కోటికి కొంచెం తక్కువగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది.

కెనడాలో మొట్టమొదట అమలు జరిగిన ఇంకంటాక్సుపద్ధతి ననుసరించి బడ్జెటులో ఇంకంటాక్సు ప్రతిపాదనలు చేయబడినవని తెలుస్తున్నది. ఇంకంటాక్సు విధింపు కనిష్ట ప్రమాణమును 2,000 రూపాయలకు హెచ్చించినందువల్ల, 25 లక్షల రూపాయలు తరుగవస్తుంది.

బొంబాయిలో రసాయనద్రవ్యములు కలపగిడ్డంగులు, కాలిపోయి అనేక లక్షల నష్టం కలిగింది. అగ్నిప్రమాదానికి కారణం తెలియదు.

—

కలకత్తాలో 3 వ తేదీన 9 గురు తుంధార్లు చనిపోయిరి.

జిన్నారంగు బయటపడింది

న్యూస్‌క్రానికల్ ఇంటర్వ్యూపై డా॥ లతీఫ్ వ్యాఖ్య

బ్రిటిషువారు దేశాన్ని విభజించి నిలచిపోవాలట

హైదరాబాదు, మార్చి 4:—

"మీకు అధ్యక్షుడు ఎక్కడికి లాక్కుపోతున్నాడో ఇప్పటికైనా ముస్లింలు కనుక్కోగలుగుతారా" అని న్యూస్‌క్రానికల్ కు జిన్నాగారిచ్చిన ఇంటర్వ్యూపై డా॥ సయ్యద్ అబ్దుల్ లతీఫ్‌గారు వ్యాఖ్యానిస్తూ అడుగుతున్నారు.

'పాకిస్తానంటే జిన్నాగారి కంతపట్టు లేదని నాకు మొదటినుంచీ తెలుసు. సంరక్షణ, విదేశాంగ వ్యవహారాలు పాకిస్తాన్ ప్రభుత్వమే చూచుకోవలసిన అవసరంలేదని ఆయన ఇప్పుడు చెల్లడిచేశారు. ఇంతకూ ఆయనకోరేది సంస్థానాధీపతులేని సామాన్య సంస్థానమా? దాగల్గిన ప్రభుత్వం అంటే క్రమంగా అభివృద్ధి చెందేసంరక్షక రాజ్యం. ఈజిప్టు మరియు పేరుకు స్వాతంత్ర్యంగలిగి వుండేటి ఆయనకు చాలు. దాని స్థిరత్వానికి పరిపూర్ణత్వానికి బ్రిటనుయొక్క కారుణ్యానికి అర్రులు చాస్తూ నిలుస్తుంది. 'విభజించి పాండు' అని బ్రిటనును కరాచి సమావేశంలో ఆయన హెచ్చరించిన మాట నిజమే. దాని అసలు అర్థాన్ని ఇప్పుడు బయటపెట్టాడు. ఏమని? విభజించి వుండిపొమ్మని. పాకిస్తానులోనూ హిందూస్తానులోనూ బ్రిటను తన సాయుధసేనలను వుంచి ఒక వంక పిటి పరిరక్షణ భారం వహించి, ఇంకోవంక సుఖంగా విదేశవ్యవహారాలుతీర్చి పెట్టవలెనట. ఇప్పుడు మనకులేని ఒకతరహా స్వాతంత్ర్యం కావాలని జిన్నాగారి గోడు. 'థేమ్' భారతభవిష్యత్తు అంటే జిన్నాగారి దేశభక్తి అంత అభ్యుదయపథాన్ని చూస్తోంది. ఏ బ్రిటిషువాడైనా జిన్నాగారి ఈ దృక్పథాన్ని ఎంతవరకు హర్షిస్తాడు? ఎంత తల తిక్కగలిగిన బ్రిటిషువాడైనా జిన్నాగారి వైఖరికి విస్తుపోకతప్పదు. క్రిప్సు ప్రతిపాదనలు ఇంకా నిలచియున్నాయనే బ్రిటను పదేపదే చాటుతోంది. దాని ప్రకారం, యుద్ధానంతరం భారతదేశానికి పరిపూర్ణ స్వాతంత్ర్యం సమానహోదా వస్తుంది. ఆయా ప్రాంతాలకు విడిపోయే హక్కుంటుంది. కాదుకూడదంటే కామన్వెల్తు నుంచి గూడా విడిపోయే హక్కుగూడా ఇచ్చేశారు. ఇల్లాంటి సదవకాశాన్ని వినియోగించుకొని, దేశంలోని ఇతరపార్టీలను కూడగట్టుకొని ముందుకురావటానికి బదులు "భారత ముస్లింల వంటి స్వాతంత్ర్యప్రియుల తరఫున" జిన్నాగారు "అల్లాంటి దేమీ మాకువద్దండి. మేము అనుచరులుగానే మాకాలాన్ని వెళ్లబుచ్చుకుంటాం" అని అంటే, ముస్లింలీగు సామాన్య సభ్యులంతా దీన్ని హర్షిస్తారా?

—

బ్రిటన్‌లో రోడ్లనిర్మాణం

లండన్, మార్చి 4:—

బ్రిటన్‌లో యుద్ధానంతరం 6 కోట్ల 30 లక్షల పౌనులు వెచ్చించి చక్కని రోడ్లను నిర్మించేందుకు స్కీమును తయారు జేసిరని తెలుస్తున్నది. (ఫ్రా. ప్రె. వి.)

ప్రపంచప్రాధాన్యత

బ్రిటను, అమెరికా, రష్యా చేజిక్కించుకొనునా?

సర్ విజయరాగారి హెచ్చరిక

మదరాసుపురం, మార్చి 3:—

"మిత్రరాజ్యాలు బాగా యుద్ధం నిర్వహించి విజయానికి చేరువ వస్తున్న వి. బాగానేవుంది. కాని విజయం ఎవరికి?" అని మహారాజకుమారు సర్ విజయరాగారు, సం॥ రాష్ట్రముల క్షత్రియ సభయందు నేడు అధ్యక్షోపన్యాసము, నొసంగుచు ప్రశ్నించిరి.

"అమెరికాగారు భారతప్రతికూల ప్రముఖాగ్రగణ్యులు. వైటుహౌలునందు వారు స్థిరమయిరి. బర్మింగుహాముసభలో వారిని అపహసించిరి. అయినను ఆతనిచర్మం ఏనుగ చర్మంవంటిది. గనుక రుచిపేసుకుంటాడు.

"యుద్ధానంతర ప్రపంచ విధానం గూర్చి అనేక వదంతులు వినబడుచున్నవి. సంయుక్త రాజ్యాలు ప్రపంచాన్నంతటిని వివిధ రాజ్య ప్రాబల్య ప్రాంతాలుగ విభజింతురని అమెరికను సెనటరు జాన్సనుగారు నుడివిరి. ఇంగ్లాండు, రష్యా, అమెరికాలు తూర్పు దేశాలపై ప్రభుత్వం చెలాయిస్తాయి.

పార్లమెంటునకు స్కీము పుటను ఉపయోగించుకలో కామనువెల్తు పార్టీ అభ్యర్థి హుయ్యాటాసనుగారు ఎన్నుకొనబడుట, భారతీయ స్వాతంత్ర్యాన్ని సామాన్య బ్రిటిషు పౌరులు బలపరుస్తున్నారని రుజువుచేసింది. ఇండియా స్వాతంత్ర్యం ప్రపంచ స్వాతంత్ర్యములో చేరిందేనియు, దాని కొరకే యిన్ని సార్లు రక్తపాతం జరుగుచున్నదనియు, బ్రిటిషువారుల అభిప్రాయాన్ని కామనువెల్తు పార్టీ గుర్తించుట ముదావహం.

"వైస్రాయిగారు వెంటనే తన నిరాశాపనం ఖాళీచేసి మనకివ్వకపోయినా కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులందరు సమావేశమయి తరుణోపాయమాలోచించుట కవకాశ మివ్వవచ్చును."

తమిళంకంటె తెనుగే అందమైన భాష

సంగీతంలో భాషావివాదం సముచితం కాదు

మద్రాస్ మైలై సంగీతసభలో అద్వయిజరు సర్ నార్మన్ స్ట్రాతీగారి అభిభాషణ

మదరాసు, మార్చి 5:— 'పాశ్చాత్యదేశాలలో ఇటలీభాష ఎలాంటిదో, ప్రాగ్దేశభాషలకు తెలుగు అలాంటి దనీ, అన్ని భాషలకంటె సంగీతానికి అనుకూలమైనదనీ, తెలుగు భాషను గురించి ప్రతీతి వుండనే వున్నది. ఈ విషయంలో నా అభిప్రాయం కూడా, తమిళ భాష కంటె తెలుగు అందమైనదనేను'.

అంటూ మదరాసు ప్రభుత్వపు అడ్వైజరు సర్ నార్మన్ స్ట్రాతీగారు నిన్న సాయంత్రం మైలై సంగీతసభవా రేర్పాటు చేసిన సంగీతోత్సవాలను ప్రారంభిస్తూ చెప్పారు. సంగీతంలో భాషావివాదం కేవలం అనవసరమని కూడా సర్ స్ట్రాతీగారు నొక్కి చెప్పారు.

సంగీతసభ అధ్యక్షులు శ్రీ ఎస్. వెంకటేశ్వరన్‌గారు స్ట్రాతీగారిని సభను ప్రారంభించవలసినదిగా కోరుతూ స్ట్రాతీగారు పాశ్చాత్యసంగీతంలో ప్రజ్ఞ గలవారనీ, అట్టివారు సభను ప్రారంభించటం సముచితమనీ, చక్కని సంగీతానికి రాష్ట్రభేదంగాని, భాషాభేదంగాని లేదనిన్నీ, అందుకు నిదర్శనంగా మదరాసు కిటీలనే ఉత్తరదేశం నుంచి ప్రసిద్ధగాయకుల నిరువురను రప్పించినామనీ, ఉత్తమమైన సంగీతం మానవులందరి సొత్తు అనీ, అట్టి సంగీతానికి సార్వజనీనమైన మనోహరత్వం కద్దనీ, కర్ణాటక సంగీతం పైన అభిమానం కలిగివున్నప్పటికీ, మైలై సంగీతసభవారు ఏ సంప్రదాయమైనా సరే ఉత్తమసంగీతాన్ని ఆదరిస్తారనీ పల్కిరి.

సంగీత ప్రభావం

సర్ నార్మన్ స్ట్రాతీగారు ప్రసంగిస్తూ ఇలా చెప్పారు: "నేను భారతీయ సంగీతాన్ని అభ్యసించక పోయినప్పటికీ, చక్కటి భారతసంగీతాన్ని విని ఆనందించగలను. సంగీతంయొక్క ప్రభావంలో నేను నమ్మకం గలవాణ్ణి. జాతియొక్క ఉన్నతదశలోనే ఉత్తమమైన సంగీతం ఆవిర్భవిస్తుంది. జర్మనీలో 19 వ శతాబ్దారంభంలో, జర్మను జాతి స్వశక్తిని సమీకరించుకుంటున్న స్థితిలో అత్యుత్తమమైన సంగీతం బయల్దుదేరింది. హిట్లరు అధికారంలోకి వచ్చిన తరవాత జర్మనీ సంగీతం అభివృద్ధి చెందనేలేదు. ఇంగ్లండులో ఎలిజబెత్ రాణి రాజ్యం చేసినప్పుడు, ఉత్కృష్టమైన సంగీతం దేశంలో వ్యాపించింది. రేడియో, గ్రామొఫోనులు బయలుదేరిన తర్వాత ప్రజలు సంగీతం అభ్యసించడం మానుకున్నారు.

'భాషావివాదం కూడదు'

సంగీతంలో భాషావివాదం అనవసరమైనది; ఎంతమాత్రమూ తగనిది. ఇంగ్లండులో కూడా ఇలాంటి సమస్యే వున్నది. జర్మను, ఇటాలియను, ఇంగ్లీషుభాషల్లో చక్కటి సంగీతంవున్నది. ప్రజల కీ విషయంలో భిన్నాభిప్రాయాలున్నప్పటికీ ఎవ్వరుగానీ వార్తాపత్రికలకెక్కరు. (నవ్వు)

ఈ విషయమై ఇంత రభస చెయ్యనక్కరలేదు. కవియొక్క మనోభావాలే కవి రచించే పాటల్లో ప్రకటింపబడుతూ వుంటవి. కాబట్టి కవియొక్క మాతృభాషలో కృతులు రచించటమే సర్వోత్తమం. గాయకుడు ఇతర భాషలలో అసలు పాటలనుగానీ, అనువాదాలనుగానీ పాడవచ్చును. కాని అనువాదాలు ఎలాగైనా అంతబాగుండవు.

ఈరాష్ట్రంలో తెలుగు, తమిళానికి వివాదం ఏర్పడి వున్నది. ప్రాగ్దేశాలలో తెలుగుభాష, పాశ్చాత్యులకు ఇటాలియను భాషవంటిదనీ, సంగీతానికి దివ్యంగా ఉపకరించేదనీ ప్రతీతి. తమిళంకంటె తెలుగే అందమైనదని నా అభిప్రాయం. ఇంతకూ ఏభాషలో పాడవలెనన్నది శ్రోతలనుబట్టి వుంటుంది. జర్మను భాషదాని వారు శ్రోతలైనప్పుడు జర్మనుభాషయొక్క ఆంగ్లానువాదంలోనే పాడవలసి వుంటుంది. పాశ్చాత్యభాషలన్నింటిలోకీ ఇటలీభాష సంగీతానికి ఉత్తమమైనదనుట నిర్వివాదం. దాని తరువాత జర్మనుభాష. సంగీతానికి భాషను ఎన్నుకోటంలో దేశాభిమానం ముఖ్యం కాదు. అన్నారు.

అఖిలభారత కిసాన్ సభ

కమ్యూనిస్టు పార్టీవారి ప్రాబల్యం

సమావేశకర్తలు తెల్పిన విషయాలు

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, మార్చి 5:—

8 వ అఖిలభారత కిసానుసభ ఆహ్వాన సంఘాధ్యక్షులగు సి. వాసుదేవరావుగారు యిట్లు తెలిపిరి:—

8 వ అ. భా. కిసానుసభా విషయంలో మదరాసు ప్రభుత్వమువారు జారీచేసిన ప్రయాణ నిషేధపు తాకీదును గురించి డిల్లీ అసెంబ్లీలో చర్చింపబడి నపుడు లెజిస్లేటు మెంబరు వెలుగారు జవాబు చెప్పుచు యీ సభ కమ్యూనిష్టుపార్టీ కార్యదర్శియగు పి. సి. జోషిగారు సమావేశపరిచిందే అని చెప్పిరి. అది శుద్ధ అబద్ధం. 7 వ సభ కలకత్తాలో జరిగినపుడే, ఆంధ్రరాష్ట్ర రయితు సంఘం వారు. 8 వ అ. భా. సభను బెజవాడకు ఆహ్వానించిరి. ఈ సభకు యిక్కడ ఏర్పడిన ఆహ్వానసంఘంలో కాంగ్రెసువారితో సహా అన్ని రాజకీయపక్షాలవారు చేరియున్నారు కమ్యూనిస్టులు కూడ చేరియుండుటవా స్తవమే. ఇందు కేవలం కమ్యూనిస్టుల ప్రాబల్యమే యెక్కువగనుందని చెప్పడం వ్యర్థనిందయగును.

రాష్ట్రకార్యదర్శితో సంప్రదింపులు

మహాసభ తత్వమును గూర్చి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి శ్రీ నందూరి ప్రసాదరావుగారు ఇట్లు తెలియజేసిరి: "మహాసభ ఆహ్వానసంఘంలోని 35 మందిలో 12 గురు కమ్యూనిస్టులు కానివారున్నారు. మహాసభ అధ్యక్షపదవిని విరమించుకునేవారు కమ్యూనిస్టు. ప్రస్తుతం అధ్యక్షతను వహించే స్వామి సహజానంద సరస్వతి కమ్యూనిస్టులు కారు. రాష్ట్రేతర సభాప్రతినిధులలో అత్యధిక సంఖ్యాకులు కమ్యూనిస్టులు. కిసాన్ సభ నడకలో శ్రద్ధవహించి సర్వదా పాల్గొనే వారిలో చాలామంది కమ్యూనిస్టులు. పి. సి. జోషీ (అ. భా. క. పార్టీ కార్యదర్శి) వైజ్ఞానిక ప్రదర్శనానికి మార్చి 10 వ తేదీన ప్రారంభోత్సవం జరుపుతారు."

శ్రీ అ. కాళేశ్వరరావుగారు



కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి పి. సి. జోషీగారిని కలుసుకోడానికి శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు పంపిన ఆహ్వానాన్ని నిరాకరిస్తూ, శ్రీ కాళేశ్వరరావుగారు (మాజీ ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి) ఈవిధంగా ప్రకటించిరి: "కాంగ్రెసు ప్రభుత్వం నిర్బంధ విధానానికి గురియై అజ్ఞాత వాసంలో వుండగా, కమ్యూనిస్టు పార్టీ బ్రిటిష్ ప్రభుత్వానికి గానప్పుడ్డర్శనునిచ్చే సంస్థగా తయారైనది. అంతేగాక ఈసంస్థకు ప్రత్యేకమైన ఇతర జాతీయ యువజన సంఘములకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘమునకు రాష్ట్రములో సభా స్వాతంత్ర్యం లేకుండాజేసి, తమ తత్వమును నిరాటంకంగా యువజనులలో, ప్రజాసామాన్యంలో ప్రచారం గావించుకొనుటకు ఈ పార్టీకి అవకాశం ప్రభుత్వం కల్పించినది.

"నాయకుల విడుదలకోసం కాంగ్రెసు కమ్యూనిస్టుల సహాయంకొరకు ప్రాకులాడడం లేదు. ఆంధ్ర కార్మిక నాయకులు కమ్యూనిస్టు నాయకులతో రాజకీయపరిస్థితిని గురించి సంప్రదించి లాభంలేదు. నాకు ఆహ్వానాన్ని పంపినందుకు వందనములు. నేను సంప్రదింపులో కలుసుకోలేకుండుకు చింతిస్తున్నాను."

'ఫిన్లాండుపట్ల ఆలస్యం విషమం'

రష్యాపత్రికలలో ప్రకటన

మార్చి 4: రష్యాపత్రికలలో నేడు ప్రకటితమైన విదేశవ్యాఖ్యల ధోరణి ఇట్లున్నది: రష్యనులసూచనలకు ఫిన్లాండు నిరాకరించే మాట లేనేలేదు కదిగదా, అంగీకరించడానికి ఇక ఏమాత్రం ఫిన్లాండు ఆలస్యం చేసినా, ఫిన్లాండు తెప్పిదం చేస్తున్నదని చెప్పక తప్పదు.

బుల్గేరియా హెచ్చరిక

సోఫియా, మార్చి 4:—

ఇటలీనాకలను రష్యాకు చేర్చేవిషయమై ప్రెసిడెంటు రూజువెల్టుచేసిన ప్రకటనకు సంబంధించిన వివరములను అర్థంచేసుకోగా అల్పవలసినదని మార్షల్ బల్గేరియా మిత్రరాజ్య ప్రతినిధులను కోరినది. తెలియవచ్చింది.

S. S. S.

SMALL SAVINGS SCHEME

This is a scheme for India's uplift and *not* a War measure.

India must grow rich.

India will grow rich if her citizens **SAVE AS MUCH AND SPEND AS LITTLE AS POSSIBLE.**

BUY

NATIONAL SAVINGS CERTIFICATES.

టెండరు

విశాఖపట్టణం (సౌత్) ఏరియాలో 1944-45 సం॥మునకు రోడు మెయింటెనెన్సు పనులకు టెండర్లు విశాఖపట్టణం మహారాణిపేట, డిస్ట్రిక్టుబోర్డు యింజనీరు, గారిచే 10-3-1944 మ॥ 2 గం॥లవరకు తీసికొనబడును. మిగతావివరములు విశాఖపట్టణం (సౌత్) మహారాణిపేట పోస్టు, డిస్ట్రిక్టు బోర్డు ఇంజనీర్ గారినుండి తెలిసికోవచ్చును.

కావలెను

తూర్పు గోదావరిజిల్లా బోర్డు, కాకినాడ.

తూర్పు గోదావరి జిల్లా బోర్డు మేనేజిమెంటులో నున్న యెలిమెంటరీ స్కూళ్లలో ఉపాధ్యాయులుగా పనిచేయుటకు దిగువ కులములలో స్త్రీ పురుషులందు అర్హతగల శిక్షకులనీ, హయ్యర్ గ్రేడ్ అభ్యర్థులనుండియు, ఉర్దు టీచర్లనుండియు 1944 మార్చి 15-వ తేదీవరకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. బ్రాహ్మణేతరులు.
2. మహమ్మదీయులు.
3. ఆంగ్లో-ఇండియనులు. లేక క్రిస్టియన్ నాన్ యేషియాటిక్కులు.
4. నిమ్నజాతులు.

(సం.) కే. కేశవరామమూర్తి,
Vice President in charge under Sec. 23 (2), District Board, East Godavari, Cocanada, 28-2-44.

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దినువారీ తెలిసిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3 నెలలకు సం॥ నకు		2%
4 ,,	,,	2¼%
5 & 6 ,,	,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్, శెక్రటరీ.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందమును కలిగిన నపుంసకత్వాదులకు 8 బా॥ రు. 2/8
సుధాకస్తూరివటి:- అజీర్తము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8
ఆరోగ్యసుధ:- నపుంసకత్వ మేహ వ్యాధులకు 60 మా॥ రు. 4
స్త్రీసుధ:- స్త్రీల నపుంసకత్వాదులకు 60 మా॥ రు. 5
భృంగామలకతైలం:- నపుంసకత్వాదులకు 4 బా॥ రు. 1
మాదీఫలరసాయనం:- నపుంసకత్వైశ్యవ్యాధులకు 4 బా॥ రు. 1

పై మందులు ఆంధ్రదేశమంతటా విరివిగా సప్లయిచేయబడును. మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M. S. M. Ry.)

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "జెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యూక్షన్"ను వాసన చూపాలి ఇది హాని చేయదు.

"జెస్టన్", "యూక్షన్" కొనువారికి అందమైన యువతుల అట్టపోటోల సెట్టు పంపబడును. జెస్టన్ సీసా రూ. 2-15-0 యూక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు, 3 (2-69).

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

బెంగాలు క్షామము

రాయల్ కమిషను విచారణ జరుగవలెను

బెంగాల్ కౌన్సిలు తీర్మానము

కలకత్తా, మార్చి 3:—

"1942-43 సం॥న బెంగాలులో నేర్పడిన ఆహారకొరతకు సంబంధించిన విషయముల నన్నిటిని విచారించి, మరల ప్రస్తుత దుర్భరక్షామము కలుగకుండ సలహానొసంగుటకుగాను రాయల్ కమిషనువంటి ఒక సంస్థ యుక్తమైన సమయమున విచారణ గావింపవలెనని ఈ సభవారి అభిప్రాయపడుచున్నారు. ఈ విషయమును బెంగాల్ ప్రభుత్వము వారు బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలుపవలెను" అను అనధికార తీర్మానమును నేడు బెంగాల్ కౌన్సిలువారు ఆమోదించిరి. (అ. ప్రె.)

భారతదేశ ఆహారసమస్య

సర్ హూరాస్ అలజ్జాండర్ ప్రశ్నలు

మాంచెస్టరు, మార్చి 5:—

హూరాస్ అలెజ్జాండరుగారు మాంచెస్టరు గార్డియను పత్రికలో ఒక లేఖ వ్రాయుచు యిట్లు చెప్పుచున్నారు:—

క్షామమువల్ల చాలమంది మరణించినను, ఆహారధాన్యసప్లయికి మించిన జనసంఖ్యాధిక్యత యథాప్రకారముగానే యున్నది. భారతదేశములో ఆహారధాన్యములను యెక్కువగా పండించు ఉద్యమము బాగుగా సాగింపబడుచున్నదా? ఉత్పత్తిని హెచ్చించుటకు తమ కాలమంతయు వినియోగింప గల శక్తివంతులకోసం, అనుభవజ్ఞులతోను కూడిన ఒక శాఖన బెంగాలు ప్రభుత్వముగాని, ఇండియా ప్రభుత్వముగాని స్థాపించిరా? ఇతర దేశములనుండి భారతదేశమునకు సాలుకు 10 లక్షల టన్నుల ఆహారధాన్యములను దిగుమతి చేయుటకు పరమని గ్రేగరీ నివేదిక తెలిపియుండెను. ఇంతధాన్యము దిగుమతి చేయబడుచున్నదా? అధికారులారా! ఈ ప్రశ్నలకు ప్రత్యుత్తరము సంగవలసియున్నది. అ. ప్రె.

పంజాబు బడ్జెటు

లాహోరు, మార్చి 8:—

పంజాబు ఆర్థిక మంత్రి సర్ మనోహర్ లాల్ గారు రాష్ట్ర బడ్జెటును శాసనసభలో ప్రవేశపెట్టిరి. 1942-43 సం॥లో 134 లక్షల మిగులు, జరుగుతున్న సం॥లో 279 లక్షల మిగులు రావచ్చునని వచ్చే సం॥లో 386 లక్షలు మిగులు రావచ్చునని తెలియజేయబడినది. అ. ప్రె.

ఇటలీ యుద్ధనౌకలు రష్యాకు రవాణా

రూజవెల్టు ప్రకటన

వాషింగుటను, మార్చి 8:—

ఇటలీ యుద్ధనౌకలు సోవియట్ నౌకాబలములో చేరేటందుకు పంపించబడుననని నేడు ప్రెసిడెంటు రూజవెల్టు ప్రకటించెను.

ఇటలీ నౌకలు రష్యాకు రవాణా

ఈ వరకే కొన్ని ఇటలీ నౌకలు బ్రిటన్, అమెరికాల నౌకాబలములలో వినియోగింపబడుతున్నవనీ, అందులో ఎంతభాగం రష్యాకు పంపడం అనే విషయం నిర్ణయం కావాలనే అందులోనుంచి అంతభాగమో లేక వానికి సరిసమానమగు భాగమునకు రష్యాకు పంపించే ఏర్పాటు జరుగుతుందనీ ఆయన తెలియజేసెను.

ప్రెసిడెంటు రూజవెల్టు ఈ విషయమై ఇంకా ఇట్లనెను. "వాషింగుటన్‌లోని రాయబారిద్వారా మార్షల్ స్టాలిన్ మమ్ములను ఇందువిషయమై హెచ్చరించెను. జర్మనీ జపానులను ఎదిర్చి నౌకాబలాన్నంతటినీ వినియోగించడానికి మిత్రమండలి సిద్ధపడినది. యుద్ధానంతరం ఈ విషయమై ఏదో ఒక శాశ్వతమైన ఏర్పాటు ఆలోచింపబడును. రష్యాకు పంపే నౌకలలో కొన్నిటిని ఇటాలియనులే నడుపుదురు. మిగతా నౌకలను మిత్రమండలి దేశవాసులు నడుపుదురు."

బాల్టియారిన్ దీవులలోకి తప్పించుకెళ్లిన ఇటలీనౌకల విషయం 'స్పెయిన్ సమస్య' అని ప్రెసిడెంటు ప్రకటించెను.

విడిసంధికి బల్గేరియా షరతులు

లండను, మార్చి 7:—

టర్కీ రేడియో గతరాత్రి ఈ క్రింది వార్తను ప్రకటించినది. "బల్గేరియా, సంగ్రామమునుండి వైదొలగుటకుగాను సంధి షరతుల దెలియచేయవలసినదని మిత్రరాజ్యముల గోరుచున్నదని వదంతిగనున్నది."

"కాని బల్గేరియా ఇంతవరకు గ్రీసులోగాని, యుగోస్లేవియాలోగాని ఆక్రమించుకొనిన ప్రాంతములను వదలుకొనుటకు అంగీకరించుటలేదు. వానిని బల్గేరియా యుంచుకొనుటకు మిత్రరాజ్యములు అంగీకరించునో, తాము జర్మనీనుండి వేరుపడి సంధిచేసుకొనుటకు బల్గేరియా ఆక్షేపణ యుండదట. రూటరు

దారిద్ర్యవిముక్తికి తగిన ప్రయత్నాలు జరగాలి

లేకుంటే ప్రజల్లో విప్లవశక్తికి ప్రాబల్యం చేకూరును

కలకత్తా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసంలో డా॥ రాధాకృష్ణపండితుని హెచ్చరిక

కలకత్తా, మార్చి 4:—

కలకత్తా విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభలో ఉపన్యసించుచు సర్. సర్వేపల్లి రాధాకృష్ణయ్యగారు యిట్లు చెప్పిరి:—



దేశములో విద్యాభివృద్ధి ఏ విధముగా జరుగవలెనో అంగుకొరకై సాన్జెంటు కమిటీవారొక దివ్యమైన ప్రణాళికను తయారు చేసారు. దానిని క్రమశః అమలు పరచితే, ఒక పురుషాంతరంలో చాలా గొప్ప మార్పు దేశంలో వస్తుంది. మొన్నటి మధ్య వాణిజ్యమండలి సభలో వైస్రాయి ఉపన్యసిస్తూ "సాన్జెంటు కమిటీ నివేదిక బాగానే ఉంది. కాని దానిని అమలుపరచుటకు తగినంత ద్రవ్యాధారము లేదు. అది ఒక్కటే ప్రతిబంధకం" అన్నారు. కాని దేశంలో విద్యాభివృద్ధి కలిగితేనేగాని ఆదేశైశ్వర్యం హెచ్చిపోదు. కనుక ప్రారంభంలో యీ విద్యాభివృద్ధికి కావలసిన ద్రవ్యమును ఏ విధంగానైనా సమకూర్చి అమలు జరపాలి. ద్రవ్యంలేదంటే ఎట్లా? ఎట్లానైనా సమకూర్చాలి. మొన్న ఢిల్లీ శాసనసభల సమష్టి సమావేశంలో వైస్రాయి యుపన్యసిస్తూ యిట్లు చెప్పెను:—

"ప్రజారోగ్యం, విద్యాభివృద్ధిలను రెండు విషయములలోను ఇప్పుడున్నస్థితి యథాప్రకారంగా స్తబ్ధంగా యుండకుండా శ్రద్ధ వహిస్తాము" అన్నారు. వైస్రాయి ఆ విధంగా "అభివృద్ధి చూపించకుండా ఉండము" అని చెప్పితే చాలదు. "అభివృద్ధి చూపిస్తాము" అని స్పష్టంగా చెప్పాలి. అందుకు కావలసిన ద్రవ్యం కూడా విధిగా సమకూర్చాలి.

"బ్రిటిషు రాజ్యాంగవేత్తల రాజనీతి విశారదతకూ, బ్రిటిషువారి సహృదయతకూ ఇండియానే పరమనిదర్శనంగా ప్రపంచమంతా వెయ్యికండ్లతో పరికిస్తోంది. మనంపుట్టించే ధర్మసిద్ధాంతాలను ఆదర్శాలను అచరణలో అమలుజరిపి చూపడమే నాజీలకు చక్కని సమాధానం." అని కాశీ విశ్వవిద్యాలయోపాధ్యక్షులైన సర్ రాధాకృష్ణపండితుడు కలకత్తా విశ్వవిద్యాలయస్నాతకోపన్యాసాన్నిస్తూ ఇవాళ చెప్పారు.

జాతీయప్రభుత్వ ఆవశ్యకత

రాధాకృష్ణ పండితుడు తన ప్రసంగంలో ఇట్లా చెప్పాడు:—ప్రజల అభిమానాన్ని చూరగొన్న ప్రభుత్వమైతే విద్యాభివృద్ధికి, పారిశ్రామిక అభివృద్ధికి గూడా కోట్లాదిగా ధనాన్ని సేకరించగలదు. ఇప్పటి భారత ప్రభుత్వం నిజంగా భారతప్రభుత్వమేనని వేవెల్ ప్రభువంటున్నాడు. ప్రసిద్ధులైన భారతీయులు ప్రభుత్వస్థానాలు అలంకరిస్తున్నంత మాత్రాన అది జాతీయప్రభుత్వం కానేరదు. పద్ధతులు, విధానాలు పరికల్పన చేసేదెవరూ? అధికారాన్ని నిర్వహించేదెవరూ? అని నేను అడుగుతున్నాను. కామన్వెల్తులో సమానహోదాతో సంపూర్ణ స్వాతంత్ర్యంతో ఐక్యభారతవర్షం విడిపిల్లలని బ్రిటిషుప్రభుత్వ పుదారాశయంగా వేవెల్ ప్రభువు వాకొన్నాడు. ధర్మసూత్రాలను ఏకరువుపెట్టి, ధర్మపన్నాలను చదివినంత మాత్రంతో జరిగిన అన్యాయం న్యాయంగా మారిపోదు. పట్టాలితే భారతీయులనిధేలను సాధనగా బ్రిటిషువారు ఎత్తిచూపించటం చాలా శోచనీయం.

ఉస్మానియా అసోసియేషనులో ఎడ్విన్ మంత్రిపుపు ఇల్లా చెప్పాడు:- "భారతసామ్రాజ్యయుయొక్క చక్కని పరిపాలనకు బాధ్యత పూర్తిగ మెంటుది. ఇప్పుడున్న ఆటంకాలనుబట్టి భారతీయులను పరిపూర్ణస్వాతంత్ర్యులజ్యాన్ని దరిచేరుస్తామనేమన బాధ్యతానాలను భంగపరచినవారమైతేమనం విశ్వాసఘాతకులమగుదుము." యువ్మాటికి ఆమాటలు నిజం. బెంగాల్ రాష్ట్రాన్ని యుద్ధక్షేత్రంగా చేసుకొని అతి ప్రధానంగా యుద్ధకార్యాలు సాగిస్తూ యుద్ధప్రయోజనాన్ని నిర్వహించుటానికి, ఏర్పరంగాను అడ్డురాని ఈ ఆటంకాలు తగిలకుండ నటితో యుద్ధకాలంలో దేశంలో జాతీయ ప్రభుత్వస్థాపనకు అడ్డుపడ్డవనుకొంటోంది. ఏరంలో ఆభ్యుదయమార్గంలో వున్నప్పుడు వారు ఆదర్శసిద్ధాంతాలను పట్టుకొని ప్రోకుపాడుతున్నారనీ, ఏకీగా వంతలతిర్యగాలాడించుటంవల్ల వచ్చే ప్రయోజనాలను కోల్పోవుచున్నారనీ అంగీకరిస్తాము. అయితే వీరు సమకాలంలో పాలుగొన్నవారితో వర్తించుటానికి ప్రభుత్వవారికి ఎంత ప్రయోజనకారిగా వున్నదని పృచ్ఛిస్తున్నాను. బ్రిటిషు రాజ్యాంగవేత్తల రాజనీతి విశారదతకు బ్రిటిషువారి సహృదయతకు భారతదేశాన్నే ప్రథమ నిదర్శనంగా వెయ్యికండ్లతో ప్రపంచమంతా పరికిస్తోంది. మనం పుట్టించే ధర్మసూత్రాలను ఆదర్శాలను ఆచరణలో అమలు జరపటమే నాజీలకు చక్కని సమాధానం. యుద్ధం అయిపోయే సరికి పరిపూర్ణస్వాతంత్ర్యం సిద్ధించకపోతే ఈ సమస్య మరింత విషమంగా మారదు. యుద్ధరంగంలో దాదాపు 20 లక్షల మంది భారతీయులు పోరుచున్నారు. 9 వేలమంది అధికారులుగవ్యవహరిస్తున్నారు. కర్మాగారాల్లో 60 లక్షలమందిపైగా పని జేస్తున్నారు. ఇంకా వేలకొద్దీ తర్ఫీదుకొందుతున్నారు. మిత్రరాజ్యాల సైనికుల సంవర్గంవల్ల వీరిలోగూడా మానవకారుణ్యభావం స్వేచ్ఛాభావం పుష్పతిల్లి వృద్ధిపొందుతున్నాయి.

ప్రభుత్వ బలహీనత

ప్రస్తుత ప్రభుత్వ బలహీనత, మన ఆర్థిక జీవనం, విద్యావిధానాలలోని లోట్లు ఈ యుద్ధంవల్ల బయటబడినయి. క్షామంవల్ల పదిలక్షలమంది చనిపోయారంటే — భారతకార్యదర్శి తెలిపిన అంకెలనే పరమప్రమాణంగా అంగీకరించినా ప్రపంచంలో ఇంకా ప్రాంతంలో జీవాలున్న వీరి జీవాలుతక్కువైనవికావు. ఇంత జననష్టం, జనక్షోభకలిగినదంటే మనం సిగ్గుతో తలలువంచుకోవాలి. దీనికంతకూ కారణభూతమైన పరిస్థితులను రుజువివెయ్యాలనే కాంక్ష, క్రోధం మనలో పుట్టవలసిన్నంగావాలి. వస్తూత్పత్తిని హెచ్చుటానికి తగిన ఆధునిక పరికరాలను రప్పించాలి. విద్యను వ్యాప్తిచెయ్యాలి దేశారోగ్యాన్ని చక్కబరచాలి. దీనికంతకో ఇవి, సాధించగలిగిన నాడే చిరకాలంగా మనం పడుతూన్న బాధలు గట్టెక్కగలవు. జాతి తిరిగి చైతన్య సహితమై తేజోవంతం కాగలదు. స్వాభావికంగా మనం విప్లవవాదులంకాము కాని పరిస్థితులప్రభావంవల్ల విప్లవవాదులంకాక తప్పదేమో? ప్రజల కష్టనష్టాలను, దారిద్ర్యాన్ని నివారించటానికి సరియైన ప్రయత్నాలు జరగటంలేదని తెలిసినపుడు ప్రజాసామాన్యంలో విప్లవశక్తులకు మంచి ప్రాబల్యం చేకూరగలదు.

ఉపాధ్యక్షులు డా॥ బి. సి. రాయిగారు కలకత్తా విశ్వవిద్యాలయం సంఖ్యలలోనూ, బహుశః వ్యాపారాల్లోనూ చాలా పెద్దదని చెప్పారు.

ధాన్యలరు కాసీగారు ఈతిబాధలవల్ల బెంగాలు బాధపడిందనీ, ఎవరు ఏమిచేసినా తనతోడి మానవుని స్థితిని చక్కబరచటానికే ప్రయత్నించాలన్నారు.

ఆసియా వాసులగు రాయబారులహక్కులు

దక్షిణాఫ్రికాలో కొత్తశాసనం

కేప్‌టవున్, మార్చి 4:—

దక్షిణాఫ్రికాలో విదేశ రాయబారులు రంగుభేదం లేకుండా ఎవరైనా సరే నిర్నిబంధంగా నివాసం ఏర్పరచుకోగలందులకై ఒక బిల్లు నేడు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఈ బిల్లు శాసనమైతే, ఇప్పటివలె దేశీయ మంత్రివర్గ అనుమతిని ఆసియావాసులను రాయబారులు ప్రత్యేకంగా పొందనవసరంలేదు.

ఇండియా హైకమిషనర్, సైనాకౌన్సిల్ జనరల్‌వంటి వారలకే ఆ శాసనం వర్తిస్తుంది. విదేశీయుల పక్షమున గౌరవప్రతిపత్తిగా వ్యవహరించగల దక్షిణాఫ్రికాలోని ఆసియావాసులకు అది వర్తించదు.

గుంటూరు జిల్లా రైతు మహాసభ

10-వ తేదీ యడ్లపల్లిలో జరుగును

తెనాలి, మార్చి 3:—

తెనాలి తాలూకా యడ్లపల్లి గ్రామంలో 10-3-44 తేదీన జరుగు గుంటూరు జిల్లా రైతుమహాసభకు ఈ క్రింది వారు ఆహ్వాన సంఘముగా ఏర్పడిరి.— అధ్యక్షులు ఆలపాటి నాగభూషణం. కార్యదర్శి ఆలపాటి పున్నయ్య, సభ్యులు: ఏ. యస్. నారాయణరావు, వంకటరామయ్య, ఆర్. శివరామకోటి, ఎ. చలపతిరావు, ఆలపాటి నాగభూషణంగార్లు.

ఉపాధ్యక్షులు కెల్లారు వెంకట సుబ్బరాయుడుగారు (ఎడిటర్ జమీన్ రైతు). ప్రారంభకులు శ్రీమతి రంగాగారు. (స్వ. వి.)

యూరప్ భవిష్యత్తు

జర్మనీ పట్ల వైఖరి

లండన్‌లో చర్చ

(ఒక ప్రత్యేకవిలేఖరి)

లండను, మార్చి 4:—

యూరప్ భవిష్యత్తు చుమురు సమస్య, విమాన యానం, ఫిన్లాండు, పోలండులవ్యవహారం, మధ్యప్రాచ్యంలోని క్రైస్తవేతరజాతీయ విమోచన సంఘం సంగతి, అరుపు కవులు ఆశ్రయాల విషయం సర్వం చర్చించే నిమిత్తం అమెరికా నుండి ఇక్కడకు ఒక విదేశాంగ వ్యవహార రాయబారవర్గం త్వరలో కదిలి వస్తుందని స్థానిక అమెరికను వర్గముల ద్వారా తెలియ వచ్చింది.

జర్మనీ లొంగిపోయే నాటికి సూచించవలసిన షరతులను సిద్ధపరచడంలో ముందుగా యూరపియను సలహా సంఘం కొంత ప్రయోజనకరమైన కృషి జేసింది. చేసిన పనితగా లొంగుబాటు, అట్లాంటిక్ ప్రణాళిక అమలు ఇటువంటి కేకలు అంతగట్టిగా నేడు వినిపించవు. జర్మనీని గట్టి షరతులకే కట్టుబాటు చేసి లొంగదీయవలెనని మిత్రమండలిలో అనేకుల సంకల్పం.

బర్మా స్వాతంత్ర్యం

ప్రకటించని యుద్ధమంత్రి ప్రసంగంపై లండను విమర్శ

లండను, మార్చి 4:—

పార్లమెంటులో సర్ జేమ్సుగ్రిగ్ (బ్రిటిష్ యుద్ధమంత్రి) బర్మా లేదితర దూరప్రాచ్యప్రాంతాలలో మిలిటరీ పరిపాలనకై ముందుగాజరిగే సమరాలో చనల విషయమై చేసిన ప్రకటన సంతృప్తికరంగా లేదని ఇక్కడి రాజకీయవర్గములలో ఆభిప్రాయపడుచున్నారు. ఆప్రాంతములప్రజలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యములను ప్రకటించకపోతే, ఆ ప్రజలు బ్రిటిషు పరిపాలకుల సద్భావాన్ని విశ్వసింపలేరని అంటున్నారు. అట్టి ప్రకటన యుద్ధమంత్రి ప్రసంగంలో లేదే? అని విమర్శకులు అడుగుచున్నారు. (బి.ప్ర.వి.)

పలమనేరి తాలూకా లంచం కేసులు

ముద్దాయిలపై బార్జి మోపబడుట

జనవరి 3 తేది రాత్రి (చిత్తూరు తాలూకాలో జరిగిన నాటిదినమె) పలమనేరి తాలూకా పలమనేరి-పత్తికొండ రోడ్డులో పోలీసువారిచే తయారుచేయ పంపబడిన ధాన్యపుబండ్లు (ట్రాలులు)లో మారుపేరున నుండిన పోలీసువారిద్వారా తాలూకా ఆఫీసు అటెండరు (1) సాయిసాహెబు, (2) ఆఫీసు ప్యూన్ బొన్నుసామి, (3) తేలారి, మాల వంకటిగాడు, ఈమువ్వురున్నూ కలసి 5,రూపాయలు లంచముతీసుకొనినట్లు వీరిపై 161, 392, పీనల్‌కోడు నిబంధనలు క్రిందను, దేశరక్షణ నిబంధన 38, (5) క్రిందనున్ను పోలీసువారిచే చార్జిపెట్టబడినది.

పైయిద్దరునున్ని చిత్తూరు డిప్యూటీ మాజిస్ట్రేటుగారు విచారించిరి. ప్రాసిక్యూషన్ తరఫున 8 సాక్షులు విచారించబడిరి.

నిన్నటిదినము, మాజిస్ట్రేటు శ్రీ జ్ఞానముత్తుగారు ఇండియన్ పీనల్‌కోడు 384, 211. నిబంధనలక్రింద చార్జినిమోపిరి. ఈ ముగ్గురు ముద్దాయిలున్ను జైలులో విడువబడియున్నారు.

తాశీల్‌దారు కేసు

ధాన్యంకంట్రోలు తహశీల్‌దారు కేసు ప్రాసిక్యూషన్ సాక్షుల ఫరదర్ క్రాసుగానను యీదినము వేయబడియుండిన వాయిదా 11-3-44 తేదికి మార్చబడినది.

దొంగనాణెం తయారు

బెజవాడలో అరెస్టు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, మార్చి 3:—

బెజవాడ టపును స్కూలిన్ స్పెక్టరుగా పనిచేసే సత్యనారాయణచౌదరిగారు మొన్న రాత్రి ఇద్దరుసంపాదులు అర్థరూపాయివి కొంగనాణెములు తయారుచేయుచుండగా పట్టుకొని అరెస్టుచేసిరి. వారిదగ్గర 19 అర్థరూపాయి నాణెములు దొంగిలిపట్టుబడెను. నాణెములను పోతపోసే చెమ్మలుకూడా వారి వద్ద దొరికినవి. వారి పేర్లు టేసనాపల్లి సూర్యబాగ్లు, ఏపర్తి వీరరాఘవయ్య పోలీసువారు దర్యాప్తుచేయుచున్నారు.

రాకపోకలు

మద్రాసు, మార్చి 5:—

పట్టిరుసన్నాసు కమిషను సభ్యులు Bell గారు, అనంతశాస్త్రి, ఖాన్ బహదూరులున్నూ గార్లు రాజమండ్రి, పిఠాపురం మహారాజాగారు కాకినాడకునకు నిన్న రాత్రి చల్లిరి.

కనకదుర్గ గారు 31 డిటి న్యాయాను విడిచిరి.

'జర్మనీ నిర్మూలం తథ్యం'

మంత్రి మారిసన్ ప్రకటన

షెఫీల్డు, మార్చి 4:—

ఇక 'డంకర్కియం' లేనే లేదంటూ, మిత్రమండలి స్థిరనిశ్చయమును బ్రిటిషుమంత్రి మారిసన్ ఇట్లు ప్రకటించెను. "యూరపులోకి వెళ్లి, జర్మనీమీదపడి, దాని సైన్యాంకనులిమి, దాని ప్రాణంతీస్తాము. జర్మను సైన్యాధికారుల హంగామా, జర్మనీ మిలిటరీ సంప్రదాయం, జర్మనీ అధికార దుర్వాంఛ, జర్మనీ దురాక్రమణ తత్వం సమస్తం ఇంతటితో అణగిపోవలెను."

రూపాయ చిల్లరకు రెండణాల కమిషను

ముద్దయికి రు 250 ల జుల్మానా

ఫైజాబాద్, మార్చి 4:—

ఒక రూపాయనోటుకు చిల్లరఅడుగగా రెండుఅణాలు కమిషను పుచ్చుకొని 14 అణాలే తిరిగి యిచ్చినందుకుగాను దేశరక్షణ చట్టం 90 (2) నిబంధనకింద ఫైజాబాదు, కాండాసబ్‌డివిజనల్ మేజిస్ట్రీటు ముద్దయికి రు 250 లు జుల్మానాగాని, లేనియెడల ఆరు మాసముల కఠినశిక్షను విధించెను.

మౌలానా ఆజాద్‌గారికి ఉత్తరం

అందజేయటానికి ప్రభుత్వంవారి నిరాకరణ

లాహోరు, మార్చి 4:—ఇస్లాం మతవాస్తవ్యానికి సంబంధించిన గ్రంథాలను ప్రచురించే లాహోరు టాజ్‌కంపెనీవారు మౌలానా అబుల్‌కలాం అజాద్‌గారిచేత రచింపబడిన 'టార్జుమాన్ ఖురాన్' అనే ఖురాన్ అనువాదంయొక్క రెండవ ముద్రణానికి సంబంధించి ఒకఉత్తరం మౌలానాగారికి వ్రాసిపంపగా, సదరు లేఖను జైలులోవున్న కాంగ్రెసు అధ్యక్షులకు అందజేయలేమని భారతప్రభుత్వపు హోం సెక్రటరీ గారు పైకంపెనీవారికి తెలియజేస్తూ, వారికి ఆ ఉత్తరం తిరిగి పంపివేసినట్లు తెలుస్తున్నది.

అల్లాబక్సు హత్యకేసు

హంతకులు మోసపోయిరట

కరాచీ, మార్చి 4:—

సింధు మాజీ ప్రధాని యగు అల్లాబక్సు హత్యకేసు తీర్పునందు, అల్లాబక్సుకి శత్రువయిన ఒక జమీందారుని నౌఖరు రు 12000 యిస్తామనగా నమ్ముకొని హంతకులు 48 గంటలలో అల్లాబక్సుని చంపివేసియనియు, ఆ నౌఖరువద్దకు పోయి డబ్బుడుగ యివ్వక పారిపోయి, యిప్పటికి అగుపడలేదనియు, తెలుపబడెను.

పైకారుపూరు పోలీసువారు వెంటనే నేరస్థులను పట్టుకొనే అవకాశం జారవిడుచుట పొరబాటని తీర్పులో మందలించిరి.

ఉరిశిక్ష విధింపబడిన 3 ముద్దాయిలు కాశము కమలుబక్సి, మహమ్మదుగార్లు హైకోర్టులో అపీలుచేసిరి.

శాంతికై యజ్ఞము

అలహాబాదు, మార్చి 4:—

ప్రపంచశాంతికై గంగానదీ తీరమున మహాయజ్ఞమును పండితప్రభువత్త బ్రహ్మచారిగారు, మాతా ఆనందమయిగార్లు తలపెట్టిరి. నిరతరం భగవన్నామస్మరణ కొంచెము గుంపుగా చేరి ప్రారంభించిరి. ఇందు పాల్గొనుటకు అన్నిరాష్ట్రములవారు అనేకమంది భక్తులు వచ్చిరి. ఏడురోజులు క్షణం నిలువకుండా రామాయణ పారాయణం జరుగును.

మద్రాసు గవర్నరుగారి సంచారము

నర్సీపట్నం, చోడవరం గ్రామాల్లో స్వాగతము

మద్రాసు గవర్నరుగారు తమ కార్యదర్శి తివెరపిబ్బుంతోలో నర్సీపట్నం నేత 25వ తేదీ వచ్చిరి. నాటిసాయంకాలం తాలూకాకచేరిలో నిర్మితమైన పందిరిలో శ్రీవారి యధ్యక్షతను గొప్ప బహిరంగసభ జరిగింది.

గత 25వ తేదీన గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు చోడవరం వచ్చిరి. పురప్రముఖులు పరిచయం చేసుకొన్నమీదట, శ్రీవారు, వారి అధ్వయిజరు శాంతి రామమూర్తిగారున్నూ, పరివారమున్నూ నర్సీపట్నమునకు వెళ్లిరి.

కరాచీలో డెయిలీ గజెటు పత్రికసంపాదకులను ఎం. ఎం. ఎం. శర్మగారు, ఇండియా ప్రభుత్వం ప్రమరణాళి సలహాసంఘ సభ్యులుగ నియమింపబడిరి.

ఇటలీ యుద్ధం

ఆంజియోరంగంలో శత్రు అపజయం

లండను, మార్చి 4:—

రోంలోని విటారియోటిబ్రిడ్జినా రైల్వే స్టేషనులపై మిత్రవిమానములు నిన్న పట్టపగలు బాంబుల వర్షం చించినవి.

గతవారం అంజియోరంగంలో 5 డివిజన్లను జర్మన్లు వుపయోగించారు. ఇంతవరకు 3,500 జర్మన్లు ఖైదీలుగ పట్టుపడ్డారు. నిన్న జర్మనులు మూడుసార్లు దాడులు సాగించారుగాని అవి విఫలమైపోయినయి. సిస్టర్నాప్రాంతంలో పెద్దఎత్తున వచ్చారు. అక్కడి అమెరికన్లు మూడుజర్మనుటాంకుల భగ్నపరచి మిత్రశ్రేణుల చేరకమునుపు జర్మనులను వెనుకకు నెట్టివేశారు. కొన్నిచోట్ల వైరృతిగ మిగతా రెండుదాడులను సులభంగా బ్రిటిషువారు తిరుగగొట్ట గలిగారు.

ఇటాలియన్ కార్మికుల నమ్మె

చర్చిలు వుపన్యాసానికి అసమ్మతి సూచకంగా ఇటాలియన్ కార్మికులు సమ్మె సాగిస్తామనే నిర్ణయాన్ని మార్చుకోలేదు. సమ్మె ఆరంభమైతే నాయకులను అరెస్టుచెయ్యటం తప్పితే గత్యంతరంలేదని ఒక మిత్రఅధికారి చెప్పాడు.

వుత్తర ఇటలీలో మిలాన్ ఫ్యాక్టరీలలో ప్రారంభమైన సమ్మె నిన్న వుత్తర ఇటలీ అంతా వ్యాపించివుందని ఇటలీ స్విస్ సరిహద్దునుంచివచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది.

ప్రజా కంట్రోలు సలహా సంఘ సమావేశము కలకత్తాలో మార్చి 22 తేదిన జరుగును. మదరాసు కమిస్టు డ్రగ్గిస్టు సంఘ కార్యదర్శి యస్. పి. ఎస్. భాష్యం చెట్టిగారు, (డిప్టీ మేయరు) ఆ సభకు ఆహ్వానింపబడిరి.

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 4:—

న్యూయార్కు ప్రత్తి:	మార్చి	20.80/20.80;
మే		20.35/20.36;
జూలై		19.74/19.74;
అక్టోబరు		19.25/19.25;
డిసెంబరు		19.06 19.07;
జనవరి		18.99/18.99
మిడ్లింగ్ హాజరు		21.32
మేనెల (గరిష్ఠధర)		20-37
(కనిష్ఠధర)		20-29

మేనెల వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెం		20.32
నిన్న	,,	20.40
నేటి ముగింపు వెం		20.35
నిన్న	,,	20.25

కావలెను

స్వల్పంగా డబ్బు ఆదా చేసుకొనే స్కీము

మీరు ఒక అధ్యాపకుడు యేజంటుగా యెందుకు పుండగూడదు.

2½% కమీషన్ మీద నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లను విక్రయింపుడు.

రోజంతా కానీ మీకు తీరిక వున్నప్పుడుగాని పనిచేసినట్లయితే డబ్బు బాగా సంపాదించుకో వచ్చును. మీరు అమ్మే ప్రతిరు 10/-ల సర్టిఫికెట్టుకు నాలుగు అణాలు మీకు యివ్వబడును.

ఆ విధంగా పనిచేయటానికి మీకు యిష్టముంటే, ఇతర వూళ్లలోవున్న యెడల మీ కల

ఆంధ్రవ్యాపారుల ఇబ్బందులు

రాష్ట్రంలోని వాణిజ్యసంఘముల తీర్మానాలు ప్రభుత్వానికి వర్తకప్రముఖుల విజ్ఞప్తి

మిర్చి, పసుపు పదార్థముల ఎగుమతి, దిగుమతి విషయములలో అన్నిజిల్లాలకు ఒకే విధంగా వర్తించేలా చేయాలనీ జిల్లాలో జొన్నలు, పులవలు, గజ్జలు, ప్రత్తిగింజలు, వరిగ మున్నగునవి జిల్లాలో చాలాతక్కువ గావున్నందున ఇతర జిల్లాలనుండి అచటకు దిగుమతిచేయించాలని క్రొత్త చింతపండును దిగుమతిచేసుకోడానికి అనుమతివ్వాలిందనీ ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల జరిగిన మండల మహాసభలో తీర్మానం చేయబడింది.

పచ్చిపులుసు వెంకట సుబ్బారావుగారి ప్రకటన వివరణ

బెజవాడ వర్తకసంఘాధ్యక్షులు పచ్చిపులుసు వెంకటసుబ్బారావుగారు నవంబరి 22 వ తేదీ ఆంధ్రపత్రికలో తమపాల వర్తకులలో ఐకమత్యము లేదని గానించిన ప్రకటన సత్యదూరమనీ, చీరాలలో వివిధ వర్తక సంఘము లున్నవనీ, అందరిమధ్య ఐకమత్యం లేకపోలేదనీ, వేర్వేరు సంఘములుండుటవలన, ఆ యావర్గములకు వెంచిన పనులు సులభముగా అగుచున్నవనీ చీరాల డైంగు క్లాత్ మర్చంట్సు సంఘం, యారన్ టెక్స్‌టయిల్స్ డీలర్సేవన్ సభ్యులు పూటుకూరి సుబ్బారావుగారు వ్రాయుచున్నారు.

చీరాల చేనేతవస్త్రముల వర్తకులసంఘ కార్యదర్శి నూనె సుబ్బారావుగారు నూ బెజవాడ సంఘాధ్యక్షులు వి ప్రకటనను విమర్శించుచూ, చీరాలలో వివిధవర్తక సంఘము లుండుటవల్ల వర్తకులలో ఐకమత్యం లేదని ఎత్తి చెందుట నిరాధారమనీ, వర్తకులలో వివిధ రకముల వర్తకం చేయువారున్నారనీ, ఆ యా వర్తకములకు సంబంధించిన ప్రత్యేక సంఘము లుండుట అవసరమనీ, అందరి పక్షలగా ఏ ఒక్క సంఘమూ చేయజాలదని తెల్పుచున్నారు.

ద్వారపూడిలో వర్తకుల సంఘస్థాపన

చీరాల, పేరాల, వేటపాలెంనుండి ద్వారపూడి సంతకు వెళ్లు వర్తకులందరు కలసి "దివ్యకృష్ణాక్లాత్ మర్చంట్సు అసోసియేషన్" అని ఒక సంఘాన్ని స్థాపించినారని శ్రీయుత నూనె సుబ్బారావుగారు అధ్యక్షులుగానూ, పత్తి సీతారామయ్యగారు కార్యదర్శిగానూ ఎన్నికలైనట్లు మా చీరాల విలేకరి వ్రాయుచున్నారు.

ఉభయ గోదావరిజిల్లాల మిల్లు యజమానుల సభ

గోదావరి వాణిజ్యసంఘములో యాజమాన్యమున తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల మిల్లు యజమానుల సంఘసభ్యులు కొత్తపేట బంగారువారి సత్రమున సమావేశమై బియ్యం కొనుగోలు అధికారులకు మిల్లుయజమానులకు సంబంధములగురించి పరిశీలించి, ప్రస్తుతమున్న లోపములను సరిచేయవలసిందని ప్రభుత్వంవారిని కోరుచూ తీర్మానించారు. మిల్లుల దగ్గర చెల్లించటంలో ప్రస్తుతం జరుగుచున్న ఆలస్యాన్ని తొలగించవలసిందని, మిల్లులకు ఇవ్వబడిన నూనెకోటా సకాలంలో, సక్రమంగా అందునట్లు చేయవలసిందనీ అధికారులను కోరుతూ మరికొన్ని తీర్మానములు చేయబడినవి. సభకు తివాన్ బహద్దూర్ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తిగారు అధ్యక్షత వహించినారు.

తాడేపల్లిగూడెంలో సభ

తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరిజిల్లాలోని మిల్లుయజమానుల మహాజనసభ యిచ్చట శ్రీ పసల సోమయ్యగారి అధ్యక్షతలో సమావేశమైనది. జిల్లా అన్నిప్రాంతములనుండియూ ప్రేక్షకులు హాజరై యీక్రింది తీర్మానములను ప్యాసుచేసి, వాటివిషయమై వెంటనే పురాలోచనచేసి అమలులోపెట్టించమని శ్రీ గవర్నమెంటువారిని కోరిరి. శ్రీ గవర్నమెంటువారు మిల్లుయజమానులను ఒంటిపట్టు బియ్యము మాత్రమే తిరూరుచేయవలెనని కర్దక్షు యిప్పించియుండగా, తాడేపల్లిగూడెం గ్రెయిన్‌సుమర్ మెంటు ఆఫీసరుగారు, 2 లేక 3 పట్టుకూడ, పట్టి, బియ్యము తిరూరుచేయుమని నిర్బంధనచేయుచూ, అటువంటి రకములకు కూడ ఒంటిపట్టు తీసే యిచ్చుచుండుటవల్ల మిల్లుయజమానులకు చాలానిసుబడిలో వస్తుచున్నదనియూ ఆనష్టము సమారు నూటికి 4 లేక 5 బస్తాల బియ్యము వుండవలసియూ, అట్లు తిరూరుచేయని బియ్యమునకు ధరలో తెగ్గోత కోయుచున్నారనియూ, అందువల్ల పదును గూలిక నిర్ధారణ చేయించి వెంటనే ఆర్డర్లు యిప్పించవలసినదనియూ, లేకపోతే ఆర్డరు యిప్పించి నూటికి యిరవైరూపాయల లాభములో సుమారు నాల్గురూపాయలు శేలుటాక్సు పోవుటయు, కైలుచార్జీలు నాలుగు అయిదు రూపాయలు కర్చులు పోవుటయు మిగత 11-0-0 రూపాయలలో వర్తకులు అందరూ పంచుకొనుచూ లాభములు కొట్టుకర్చులకు వర్తక బాధపడుచుండు యీ రోజులలో పెక్సుటయిలువారు డిశంబరు ఆఖరువరకు ముద్రలేని బట్టలను శీలు వేసివుండి యిప్పటికి సుమారు రెండు మాసములు కావచ్చినను విడుదలచేయకపోవడము బహుళోచనీయం. కేంద్ర ప్రభుత్వమువారు 1000 గజములకు గాని, అంతకు తక్కువయున్న మెత్తము గజాలకుగాని ముద్రలేకనే విడుదలచేయమని వుత్తరువు చేసినను రాష్ట్రప్రభుత్వమువారు యింతవరకు విడుదలచేయనందువల్ల వర్తకులకు తీరనినష్టము సంభవించుటయేగాక, కొద్దికొద్దిపెట్టుబడులతో వ్యాపారము చేయు సోదరవర్తకులు వారి పెట్టుబడ్ల శీలులో వున్న బట్టలపైన వుంచుకొని తిరిగి వ్యాపారము చేసుకొనుటకు అవకాశము లేక పొందుచున్న కష్టములు యెల్లరకును తెలిసిన విషయమే. కాన సోదరవర్తకులు అందరూ యీ విషయమై రాష్ట్రీయ కంట్రోలు ఆఫీసరు వారికి జాబులు వ్రాసియు రాయబారములు వెళ్లియు మనకు కావలసిన సదుపాయములు తొరకవలసినదిగా ప్రార్థించుచూ వున్నారు.

నిర్ణీత ధరలను మించగూడదు బట్టల దుకాణదారులకు హెచ్చరిక

బొంబాయి, మార్చి 1:— హెచ్‌స్టయిలు కమిషనరు యిట్లు ప్రకటించుచున్నారు:—

మిల్లులను, వ్యాపారస్థులను వస్త్రములను నూలును చట్టప్రకారం నిర్ణయించిన ధరలకన్న యెక్కువ ధరలకు విక్రయిస్తున్నారనియు, తమ అధికారమునందున్న సంస్థలకే విక్రయించుచు, మున్నగు పద్ధతులవలన చట్ట ప్రయోజనమును భగ్నచేయుచున్నారనియు తెలియవచ్చెను. కొందరు వర్తకులు తమదగ్గర నగదుకొరకు మామూలుగా విక్రయించే భాగాలవారుకు చట్టనిర్ణీత ధరకు విక్రయించుట లేదు. కంట్రోలు ఉత్తరువు ప్రకారం యిచ్చిన సేరములు గాక, యీ సేరములు కలవారిని శిక్షించుటకు అధికారులు ఏమార్గం అవలంబించవలెనను, మేకర్లు డైరెక్టరు మొదలగువారు నియమింపబడుదురు అన్నారు. (ఆ. ప్రే.)

భారతదేశ బియ్యం ఉత్పత్తి

కలకత్తా, మార్చి 1:— గడచిన సంవత్సరం కన్న 1943-44 లో భారతదేశ బియ్యం ఉత్పత్తి నూటికి 23 వంతులు పెరుగు మార్గము ఉన్నదని నేడు ప్రకటించిన అధికారి అంచనా తెలుపుచున్నది. 1942-43 ఉత్పత్తి అంచనా 21,898,000 టన్నులు. 1943-44 అంచనా 30,603,000 టన్నులు. సాగులో ఎకరములు నూటికి, 6 వంతులని, 1942-43 లో 75,193,000 ఎకరములని 1943-44 లో 79,900,000 లని తెలుపబడినది. (ఆ. ప్రే.)

ఆంధ్రరాష్ట్ర విజయోత్సవం

శ్రీమతి చుండూరు రత్నమ్మగారి అధ్యక్షోపన్యాసం

బందరు, మార్చి 5:— ఇచట జరిగిన ఆంధ్రరాష్ట్ర విజయోత్సవమున కధ్యక్షత వహించిన శ్రీమతి చుండూరు రత్నమ్మగారు ప్రథమమున ప్రపంచ పరివర్తనము ఆంగ్రుల అవస్థలు, ప్రజాశక్తి మున్నగు విషయములపై ముచ్చటించిన పిదప రాష్ట్రప్రాముఖ్యమును సభికులకు తెలియజేస్తూ ఆంధ్రముఖులశక్తి సామర్థ్యముల ప్రశంసించిరి. ప్రాచీనాంధ్ర వైభవమును గురించి మాట్లాడుచూ ఆనాటి అసమాన శౌర్య పరాక్రమములు ఎట్టి స్థబ్ధ హృదయునిపైనా చలింపచేయకపోవు" అనిరి.

"మన భవిష్యత్తును గురించి మాట్లాడుచూ "మనకు స్వాతంత్ర్యం లేదు. మన ప్రభువులు మన కోర్కెలను మన్నించుట కష్టము. రాజకీయ సమస్యా పరిష్కారము నకై భారతలోక మెదురుచూచుచున్నది. ఆంధ్రరాష్ట్ర సమస్య కూడా వెంటనే తేలవలెను. మనము మన కర్తవ్యము విషయమై ఏమరియుండరాదు" అని హెచ్చరించిరి.

బిల్లులు చెల్లింపులు తగ్గుదలచేసి మాసానికి మూడుమాసాలకు రిటరన్సు పంపవలసి వస్తోంది.

ఈ ప్రకారం తగ్గుదలచేయించి సంపుటకను ఖర్చు ఆవ్యాపారంమీద వచ్చే లాభంకు మించి వుంటుంది. చిల్లర వ్యాపారస్థులు స్వతంత్రంగా ఈ పద్ధతులన్నింటినీ తగ్గుదల చేయగలస్థితిలో వుండరు. కనుక వీరిని ఈ నిబంధనలనుండి మినహాయించుట ఉచితమని తెలియజేస్తూ క్లాత్ మర్చంట్సు అసోసియేషను కార్యదర్శి పెనుగొండ రంగారావుగారు వ్రాయుచున్నారు.

అనుకవు పన్ను

సంధ్యాల బట్టలవర్తక సంఘ కార్యదర్శి సూరా చిన్నరామయ్యపట్టి యీ క్రింది విధముగా ప్రకటన చేయుచున్నారు:—

మద్రాసు రాష్ట్రమునందు అమ్మకపు పన్ను అనుకోక పన్నుచే వర్తకులు ప్రజలు బాధ చెందుచూ యుండినను యీపన్నువల్ల లెక్కలు బోర్డువారు నిర్ణయించిన నూటికి యిరవైరూపాయల లాభములో సుమారు నాల్గురూపాయలు శేలుటాక్సు పోవుటయు, కైలుచార్జీలు నాలుగు అయిదు రూపాయలు కర్చులు పోవుటయు మిగత 11-0-0 రూపాయలలో వర్తకులు అందరూ పంచుకొనుచూ లాభములు కొట్టుకర్చులకు వర్తక బాధపడుచుండు యీ రోజులలో లెక్కలు టయిలువారు డిశంబరు ఆఖరువరకు ముద్రలేని బట్టలను శీలు వేసివుండి యిప్పటికి సుమారు రెండు మాసములు కావచ్చినను విడుదలచేయకపోవడము బహుళోచనీయం. కేంద్ర ప్రభుత్వమువారు 1000 గజములకు గాని, అంతకు తక్కువయున్న మెత్తము గజాలకుగాని ముద్రలేకనే విడుదలచేయమని వుత్తరువు చేసినను రాష్ట్రప్రభుత్వమువారు యింతవరకు విడుదలచేయనందువల్ల వర్తకులకు తీరనినష్టము సంభవించుటయేగాక, కొద్దికొద్దిపెట్టుబడులతో వ్యాపారము చేయు సోదరవర్తకులు వారి పెట్టుబడ్ల శీలులో వున్న బట్టలపైన వుంచుకొని తిరిగి వ్యాపారము చేసుకొనుటకు అవకాశము లేక పొందుచున్న కష్టములు యెల్లరకును తెలిసిన విషయమే. కాన సోదరవర్తకులు అందరూ యీ విషయమై రాష్ట్రీయ కంట్రోలు ఆఫీసరు వారికి జాబులు వ్రాసియు రాయబారములు వెళ్లియు మనకు కావలసిన సదుపాయములు తొరకవలసినదిగా ప్రార్థించుచూ వున్నారు.

ఆంధ్రాభ్యుదయవారం

చావలి నాగేశ్వరరావుగారు ప్రారంభోత్సవం జరిపిరి.

బందరు, మార్చి 3:— స్థానిక కళాశాలవిద్యార్థులు లేర్పాటుచేసిన ఆంధ్రాభ్యుదయవార ఉత్సవములను చిత్రకారుడు చావలి నాగేశ్వరరావుగారు నేడు ప్రారంభించిరి. మచిలీపట్నం ప్రతిష్ఠను వివరించినమీదట "ఆంధ్రదేశమంతటా, అభ్యుదయవారమును కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు జరుపుచుండుట తమ కానందం కలిగించిందనీ, జాతీయవికాసమునకు యువకులు కార్యరంగంలో బద్ధకంకణులై వారి తీరిక కాలమును వినియోగించవలసి వున్నదని హెచ్చరించిరి.

"ప్రస్తుత దరిద్రస్థితిలో విద్యాప్రాప్తికి ఖర్చు చాలా హెచ్చుగానుండి యున్నందున ఎంత కుతూహలమున్నూ విద్యార్థులకు ధనాభావం మిక్కుటంగా వుంది. అయినా అస్పృశ్యతా నివారణ, నిరక్షరులను ప్రజలను అక్షరాస్యులచేయుట మున్నగు ఉత్సాహప్రధానమగు కార్యములను విద్యార్థులు నిర్వహించగలరు." అని తెల్పుతూ విషయమై విద్యార్థులు చేయవలసిన పనుల వివరించిరి.

జాతీయైక్యతకు సర్వజనులు కుల, మత భేదములు లేక హారానికొకసారి అయినను కనీసము సోదరభావంతో కలిసి భోజనం చేయుట అవసరం అన్నారు.

ఆంధ్రరాష్ట్ర సమస్యనుగురించి దీర్ఘంగా ప్రసంగించినారు.

పెన్నారు-కుముద్వతీ ప్రాజెక్టుల నిర్మాణం

రాయలసీమ ప్రముఖుల కృషి

హిందూపురం, మార్చి 1:— అనంతపురంజిల్లాలో క్షామమును నివారించవలెనన్న ప్రాజెక్టు నిర్మాణం శీఘ్రంగా జరుగవలెనని చాలాకాలంగా నాయకులు ప్రభుత్వమునకు తెల్పుతూ వచ్చిరి. ఇటీవల సర్ విజయరాగారు గవర్నరుగారితో సంప్రదించినపుడు వారు తమ సానుభూతి చూపిరట. కొద్దిరోజుల క్రితం రావు సాహెబు దొంతి భీమయ్యశ్రేష్ఠిగారు మదరాసులోని ప్రభుత్వాధికారులతో సంప్రదించినట. ఇదివలనే జెయిలునుండి విడుదలైన కట్టుబారి సుబ్బారావుగారు ప్రత్యేకంగా ఈ విషయమై అధికారులతో సంప్రదించడానికి మద్రాసుకి వెళ్లిరని తెలియుచున్నది.

అప్పారావు ఛానలు

మార్చి 3:— నిడదవోలు సమీపమున తిమ్మరాజుపాలెం వైపున నున్న సుమారు 400 ఎకరముల భూమిని గ్రోమోరుఫుడ్డు కాంపైను క్రింద సాగుచేయుటకు గాను, నిడదవోలు గ్రామం మీదుగా నున్న ఏలూరు దొరకాల్వను అప్పారావు ఛానలు నుండి కలుపుతూ త్రవ్వించు ఏర్పాట్లు జరిపించుటకు, పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివు యింజనీరుగారు, వారి సిబ్బంది 3 రోజుల క్రితము, ఏలూరుకాల్వను పరీక్షచేసి, అంచనాలు వేసినట్లు తెలియుచున్నది. స్వ. వి.

వేటపాలెం చోరీలో 5 గురిమీద కేసు

చీరాల, మార్చి 2:— వేటపాలెంలో యిటీవల షుమారు వెయ్యిరూపాయలు తస్కరింపబడిన చోరీ కేసులో చీరాల పోలీసువారు విచారణలు పూర్తిచేసి వేటపాలెం వాస్తవ్యులు బంగి శివప్రసాదరావు, దంతం వీరబసయ్య, దంతం వీరనాగులు, పింజల సుబ్రహ్మణ్యం, పృథ్వి సుబ్బారావుగార్ల మీద ఐ. పి. సి. 380, 414, 411 వ సెక్షనుల క్రింద నిన్న ఒంగోలు జాయింటు మేజిస్ట్రేటు కోర్టులో కేసు బాధలు చేసిరి. ముద్దాయిలు యింకను రిమాండులో యున్నారు. ఈ సందర్భములో యిప్పటికి 7 ఇంక్షు సోదాచేసిరి. రు 8071 లు స్వాధీనపరచుకొనిరి. యీ కేసులో పోలీసువారు 13 మంది సాక్షులను ఉదాహరించిరి. స్వ. వి.

నెల్లూరు

నెల్లూరు, మార్చి 3:— శ్రీ మునగా నరసయ్యపట్టిగారు 40 సం ఏట నిన్నటి రోజు జ్వరముచేత (29-2-44) స్వర్గస్థులయినారు. శ్రీయుతులు శిష్యులైరి. వీరు నెల్లూరు డ్రాక్ట్ సప్లయిస్టు సంఘము కార్యదర్శిగా యుండిరి. నెల్లూరులో గొప్ప జవుళి వ్యాపారస్థులు. వీరికు అనేకులు సంతాపసూచకములు చేయుచుండిరి.

పనయనము

గుంతకల్లు, ఫిబ్రవరి 28:— హంపిసంస్థానము జగద్గురు శ్రీ శంకరాచార్య [illegible] గుంతకల్లు పంచాయతీబోర్డు ప్రెసిడెంటు అగు శ్రీ వైదూరు సుబ్బయ్యగారి తమ్ములు శ్రీ వంకటరామశాస్త్రిగారి కుమారుడు చి॥ శ్రీనివాసులకు తిమ్మనచర్లలో వారి స్వగృహములో ఇవాళ 10-45 గంటలకు (ప్రాద్దున) ఉపనయనము జరిగినది. (స్వ. వి.)

బాల్య వివాహములు

నిజాము సంస్థాన మహిళాసభ నిరసన

హైదరాబాదు, మార్చి 3:— 'పిన్నవయస్సనగానే బాలికలకు వివాహము చేయు దురాచారము మనవారిలో ప్రబలియున్నది. మన సంస్థానములో 11 లక్షల వితంతువులు కలరు. 12 ఏండ్లలోపు బాల వితంతువులసంఖ్య 10 వేలకుమించి యున్నది. మనసంఘమున కిది గొప్పకళంకము. దానిని మనము నిర్మూలింపవలెను.' అని 16 వ హైదరాబాదు సంస్థాన మహిళా సభాధ్యక్షత వహించుచు బేగంకు జహీర్ యార్ జంగ సతి నుడివెను. ఘోషాపద్ధతిని ఆమె తీవ్రముగా నిరసించెను.

శ్రీమతి కస్తూరీబాయి గాంధి మరణము నకు సంతాపము మరియు తీర్మానమును సభ వారు తీవ్రముగా నిరసించిరి. (అ. ప్రే)

సంధ్యాల

సంధ్యాలలో సబ్ కలెక్టరుగా యుండిన శ్రీ బి. డి. యస్. సాహి, ఐ. సి. యస్. గారు సెలవుపై వెళ్లియున్నందున, వారిస్థానమునకు శ్రీ టి. రామమోహనరావు నాయుడుగారు నియమింపబడి, చార్జి గయికొనిరి.

సంధ్యాల నూనెమిల్లులయజమానుల సమావేశము నూనెపల్లియందు జరుపబడి, సంధ్యాల నూనెమిల్లుల సంఘమును చేర నొక సంఘమును ఏర్పరచిరి.

మదరాసు ధరలు

మదరాసు, మార్చి 4:— వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిన్‌పట్టు ధర మదరాసులో రు. 175-0-0: ఆపిసురకం 72-8-0 ను 72-12-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కు రకం స్టాండర్డు ఎక్సు పెల్లర్ సేల్స్‌టాక్సుతో సహా 176-8-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-10-9: కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండవ రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు సర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం స్టాకుచేయు. చక్కెర: కాన్పురు 48-3-3. 49-8-3. బంగారు, వెండి: నవరసు 1-కి (దోకు ధర) రు. 49-1-0: నవరసు 1 కి (పిల్లరధర) 49-2-0: పెట్లా బంగారు తులం 71-3-0: గోణి మూసా తు॥ 1 కి 70-12-0: సీమవెండి తులము 100 కి (రెడి) 125-12-0: తులంవెండి 1 కి 1-4-6 నత్తరపిట్ట 1/2 పెద్దది రు. 2/4 అక్కడ పెట్టు పెట్టెంగడ్డు.

ఈ భోజనానంతర చికిత్స

మంచి జీర్ణశక్తి నొడగూర్చును

కడుపులోని బాధలకు మూలకారణం

ఆమ్లాధిక్యతయే, తరచు కడుపులోని బాధలకు మూలమని వైద్యశాస్త్రజ్ఞులు నిర్ధారణ అయినది. అధికమైన ఆమ్లము, జీర్ణశక్తిని తగ్గించును. అది పులిసి జీర్ణం కాకుండా వుండిపోవును. తిన్నది జీర్ణము కాకుండా పేరుకొని వుండుటవలన, కడుపుపుబ్బించు వాయువులవల్లనేగాక, పొట్టమెక్కక్కలను తినివేయు, ఆమ్లము వల్లకూడా కడుపునొప్పి వచ్చును. ఆమ్లాధిక్యత విరుగుటకుగా పలువిధములైన చేచిహ్నాలు మీలో అనుభవమగుచుండుట, ఈబిళ్లింగా బాగపడుతుంటే, జాగ్రత్తగా వుండండి.

మూడూలు బిస్మాగ్ గుప్తప్రస్తుతం యుద్ధకాల స్టాకింగుగా మార్చబడినది. సీసా కొనే టప్పుడు "బిస్మాగ్" సీలుచెదరకుండా వున్నది లేనిది గమనించండి.

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేజన్‌రోడ్డు, లండన్, ఎన్. 18.

బరువు, ఆకలిలేకపోవుట, ఉత్తరము, గుండెపోటు, వాయువు, వెనకకు కడుపులోనుండి వాయువు, ఆకలి అనునవి మీకు అంతరాయపరచినవి కనుక! ఇటువంటివి కడుపుకు సంబంధించినవి కనుక ఆ అంతరాయాలన్నిటిని బహుసీఘ్రముగా తొలగించు విధానమిదిగో! ప్రతిరాత్రి పడుకోబోయేముందు ఒక చెంచాడు 'జైసురేటెడ్' మగ్నీషియా 'BISURATED MAGNESIA' కొద్దిగా నీళ్లలో వేసుకొని త్రాగండి. కడుపు 4 వేళ కన్నా ఎక్కువ వేసుకోకండి. 'జైసురేటెడ్' మగ్నీషియా 'Bisurated Magnesia' లోని చల్లని ఔషధగుణములు ఆమ్లాధిక్యతను తగ్గించేటందుకు పూనుకుని మన్నికైన కడుపుయొక్క సౌఖ్యములను కాపాడును.

జైసురేటెడ్ మగ్నీషియా డాక్టరు ఉపశమింపజేస్తుంది.

ఎండుమైన ఎముకలను తరచు మూడైన ఆమ్లాధిక్యతను జైసురేటెడ్ మగ్నీషియా Bisurated Magnesia మందు తగ్గిస్తుంది. కడుపులో ఈ బాధను తగ్గించే అంతరి పదార్థాలు వెంటనే బాధోపశమనం చేయువంటివే మిగతా పదార్థాలు తప్పనిసరి పూనుకుంటుంది. అవి జాగ్రత్తగా పరీక్షచేసి బహుశీఘ్రముగా ఆమ్లాధిక్యతను దుష్ఫలితములను తగ్గించి తగిన ఉపశమనం కలిగేదరకు వాటిని కాపాడుచుండును.

No. 4

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సిలికేటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరిమైన యెమెరీ
తగ్గూరుచేయువారు—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.
ఇది మొట్టమొదటి రకపు యిండియన్ ప్రొడక్టు. పరదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమైనదిగా కనుగొన్నారు. లండన్ సమీపమునందు పరీక్షింపబడినది. ఇతర యీ యిండియన్ యెమెరీలన్నిటి కిక్కిలి మేలైనది.
"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు రక్షణ డిపార్టుమెంటువారితో అనుమతింపబడినది. సరకు డిపార్టుమెంటునకు, ఇండియన్ రైల్వేలకు ప్రధానరాబడిదారులకు సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:
M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

వేజీలు 1168 వెల 5-0-0
ఆయుర్వేదమూలము, పిటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లను తెలుగువచనమును వాటి ఉత్పత్తిస్థానములు, రసవీర్యవిపాకములు, గుణదోషములు, రోగములు, తెలుగులో, ఔషధగుణములు, ఔషధప్రయోగవిధులు మనుపరించి గుణములు అక్షి వర్గీకంపబడినవి. రు 5-0-0 మనుగూర్చి పంపిన్నట్లు రైల్వేమనీ పేరు వెలువడెడి చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. పరవస్తు సూరప్ప, రాజమండ్రి అని వ్రాసేది.

DOCTORS RECOMMEND
BLOOD-VITA
FOR ALL RUN-DOWN AND WASTING DISEASES
MEDICAL RESEARCH CORPORATION
తక్కువ బుడ్డి 1-8 రు. 2-4, 16 డోసు బుడ్డి 3-0 రు. 5-8 చొప్పున అన్నిచోట్ల దొరకును.

"ఆ, నిస్సందేహంగా," అని నీవంటావు. "చూడండి—రాలియా, ఫర్నేసా, చినా.—నిన్నుగారా చెప్పునే మలయా, బర్మాలలో యెంచేశారో!" వాళ్లను యెంత నీచంగా ఖండించడం అదనుచేసో అంత నీచంగానూ చరిత్రలంగిలిని నిలుస్తుంది: అంతేగాక నంబోలేదు. నిర్దాక్షిణ్యమైన అన్ని చిత్రవధలు, అంత యమయాతన. బానిసలైన అంతటివిరికి పనిచేయించుట. అంతటి నోరూ చించి, గడ్డినిలువేసుకుని బాగా పీల్చేసుకుని కొట్టిపారేసి మంచిరసం గల వారిని పిండి తాగేసి, తక్కువ పనిచేసే వారిని చంపేసి, ఇన్నిన్న నేమిటి యెమరు చూడగలవు? రాచు తప్పు పనిమేరే చేయనంటూ నిత్యపీడగే బాధపడుతుంది నీవు అంతకన్నా మెక్కువ యేమి యెదురు చూడగలవు? ప్రపంచాన్ని నేలకడమే తన దేశంయొక్క న్యాయసమ్మతమైన హక్కు అని ప్రతి జపానీయుడూ భావిస్తాడు: మిగిలిన ప్రజలందరూ తక్కువ వారనీ, తనకు వారినిలుగా వుండ దానికే యత్నాటయారనీ వాడు నిజంగా నమ్ముతాడు. మనల్ని వాడు "పరుంజాడు" అంటాడు!

జపానువాళ్లు దోషులు, అది నిజమే. కాని వాళ్లు అంతకన్నా అధమం.—చాలా ప్రమాదకరమైనవాళ్లు. వాళ్లు అవాంతరంగా వుంటారు: పొట్టిగా నిస్సి. వాళ్లతో వ్యవహరించడానికి ఒకేదారి మార్గంవుంది—వాళ్లమీద్దు తిప్పలంతా ఒడిగిపోయేలాగున చేయాలి. మళ్లీమళ్లీ వాళ్లపిల్లలు యిటువంటి క్రూర మనుగుండేలాగున నిర్వీర్యులనుచేసి చేయాలి. వాళ్లు పరిపరిగా పారిపోవాలి—అంతకు తక్కువ పనికిరాదు.



సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు

సహాయంగూర్చి అడ్వైజరు సూచన

మదరాసు, మార్చి 3:—

సైదాపేట ఉపాధ్యాయుల కళాశాల వార్షికోత్సవంలో నిన్న సాయంకాలం అధ్యక్షత వహించిన అడ్వైజరు టి. ఆస్టిను గారు ఉపన్యసించుచు సెకండరీగ్రేడు ట్రేయినింగు అనుచున్న ఉపాధ్యాయులకు త్వరలో ప్రభుత్వంవారు పూర్తిగ ధనసహాయం (స్టైపెండ్సు) చేయదలచిరని సూచించిరి. ఎయిడెడు ఎలిమెంటరీ పాఠశాలలకు సెలవారీ గ్రాంటు లివ్వాలనిగూడ అనుకుంటున్నారనిరి. అందువలన చిన్నజేతగాండ్రను ఉపాధ్యాయులకు లాభకరంగ నుండుననియు, ఉపాధ్యాయులకు కరువుభత్యాలక్రింద మొత్తం 60 నుండి 70 లక్షల వరకు ప్రభుత్వంవారు ఖర్చు చేయుచునరనియు తెలిపిరి. అందు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులకు మాత్రం రూ 27½ లక్షలిత్తురు.

ప్రిన్సిపాలుగారు స్వాగతోపన్యాసమునందు, పట్టభద్రులను ఉపాధ్యాయ వృత్తి ఆకర్షించకపోవుట తెలిపిరి.

ప్రయాణ నిషేధం

బెజవాడలో జరుగు 8 వ అ. భా. కిసాను సభ తేదీలు మారినందున ఆ సభకు పోయే ప్రయాణికులకు యం ఆస్. యం. రైల్వే మార్గమునందు బెజవాడకు 30 మైళ్లలోగా, ప్రయాణ సౌకర్యము లాంగరాదనీ నిషేధాజ్ఞ మార్చి 7 నుండి అమలు జరుగునట్లు ప్రభుత్వంవారు తేదీ మార్చిరి. ఇది ఎప్పుడు ముగియునో తరువాత ప్రకటించెదరు.

శానిటరీ ఇంజనీరు రాజీనామా

వి. వి. రామయ్యగారు మదరాసు ప్రభుత్వ శాసనకు ఇంజనీరు రాజీనామా నొసంగి వారిస్థానే రావు బహదూర్ ఎ. ఆస్. వెంకటాచార్య సూపరింటెండింగు ఇంజనీరుగారు నియమింపబడిరి.

వె. డి. ఎస్. సాహి ఐ. సి. ఎస్. సెలవుమీద రాగానే నంద్యాల సబుకలెక్టరుగ నియమింపబడిరి.

నభినేటిపల్లి కాల్వ స్కీము

ప్రభుత్వంవారు యీవారం మంజూరు చేసిన ఇరిగేషను స్కీములలో పెద్దదానికి, తూర్పు గోదావరిజిల్లాలో వశిష్ఠనది ఎడమ గట్టున్న పళిసేటిపల్లి కాల్వయు పెంచుటకై రూ 94,800 ఖర్చు అంగీకరించిరి. మిగతా రెండు కృష్ణాజిల్లాలో ఏరికపాడు ఆక్విడక్టునకు, ప. గోదావరిలో నర్సాపురం తాలూకాయందు రూ 52,985, మొత్తం రూ 1,67,085 ఖర్చు మంజూరుచేసిరి.

దురదలకు మందు

మదరాసులో యిపుడు జాడ్యరూపమున ప్రబలి యున్న దురదలు గజ్జి రోగమునకు ఉచితంగా హోమోపతి మందులు 62, రాయపేట బజారురోడులో ఉచితంగా లభించునని రాష్ట్ర హోమోపతి సంఘ కార్యదర్శిగారు తెల్పుచున్నారు.

శిస్తు లేదు

కావేరి మెటూరు ప్రాజెక్టు ప్రాంతములందు తంజావూరు జిల్లాలో యెక్కువ భూములను పల్లపుసాగు క్రింద కు మార్చుటకు ప్రభుత్వంవారు రైతులకు ప్రోత్సాహమిచ్చుటకై క్రొత్తగ 1354 ఫసలిలో పల్లపు పంటలు పండించువారికి రెండేండ్లవరకు శాశ్వతభూములపైని, ప్రాయిటరీ భూములపైని గూడ శిస్తు వసూలు చేయబడదని ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

పచ్చియప్ప ధర్మముల వార్షికము

ఈనెల 8 వ తేదీన పచ్చియప్ప వార్షిక ఉత్సవము జరిపి, సాయంకాలం 5-15 కు, పచ్చియప్పకళాశాల విద్యార్థులకు బహుమతులు పెందరలైనవి పంచబడును. శ్రీ వి. రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహింతురు. ట్రస్టీ వి. రాధాకృష్ణపిళ్లగారు కమెమొరేషను ఉపన్యాసమిచ్చెదరు.

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వక కాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

వైద్య సహాయం వైద్య విద్య

డా॥ శ్రీనివాసమూర్తిగారి ఉపన్యాసం

మదరాసు, మార్చి 5 —

డా॥ జి. శ్రీనివాసమూర్తిగారు, దేశీయ వైద్యపరిషత్తు సభయందు (కీల్పాకులో) అధ్యక్షోపన్యాసమునందు యిట్లు ఉపన్యసించిరి:—

"పాశ్చాత్య వైద్యము, దేశీయ వైద్య విధానముల అన్యోన్య సంపర్కములు కాకతాళీయంగా కలిగిందికాదు. ఒకదానినుండి యింకొకటి తనకు తెలియనివి నేర్చుకొని, ప్రపంచంలో వైద్యవిద్యాభివృద్ధికి ఒకదానికన్న ఒకటి యెక్కువగ తోడ్పడుటకై ఉద్దేశింపబడిన సమ్మేళన మిదియని నేను నమ్ముచున్నాను. మదరాసులోని దేశీయవైద్య పాఠశాలయందు నేర్పు సమ్మిళిత వైద్యవిధానమే వైద్యశాస్త్ర అభివృద్ధికి తోడ్పడగలదు. దేశీయ వైద్య విధానం, అల్లోపతి విధానము భిన్నమయిన వయినప్పటికి పరస్పర విరుద్ధమయినవి కావు.

డా॥ వి. వి. కృష్ణన్ గారు, ఢిల్లీలో భారతశాస్త్రజ్ఞుల సభయందు దేశీయ వైద్యం తుప్పుపట్టినదనియు దాని నాదరించుట శాస్త్రీయాభివృద్ధికి నిరోధకరమనియు నుడివిరి. జర్మను అధికారులు యూదుల జాతిని నాశనం చేయాలన్నట్లుంది యీ మాట. భారతజనసంఖ్యలో నూటికి 80 లేక 90 మంది దేశీయ వైద్యంవలన చికిత్స నొందుచున్నారు. దేశీయవైద్యులను తక్కువగ చూచిన, వారికిని అల్లోపతి వైద్యులకిచ్చిన హోదాలు జీతాలు యివ్వవలెను. భారతదేశంలో వైద్యవృత్తి నవలంబించు వారందరికి దేశీయ వైద్యజ్ఞానం ఉండాలని విధించుట మంచిది.

ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సమితి

బహుమతులందిన విద్యార్థులు

ఫిబ్రవరి 27, 28 తేదీలలో ఆంధ్ర విద్యార్థి విజ్ఞాన సంఘము వారిచే జరుపబడిన వివిధము లైన పోటీలలో ఈ క్రింది విద్యార్థి, విద్యార్థినులు బహుమతులను బడిసిరి:—

(1) వక్తృత్వము:—ప్రథమ బహుమతి సి. జి. రామసుబ్బు (క్రైస్తవ కళాశాల) ద్వితీయ...యం. ఓబయ్య (పచ్చియ్యప్ప).

2. వ్యాసరచన:—ప్రథమ బహుమతి పి. నాగన్న టీచర్స కాలేజి, ద్వితీయ యస్. కృష్ణమూర్తి, తృతీయ జి. శ్రీరాములు క్రైస్తవ కళాశాల.

3. కథానిక రచన.—ప్రథమ, శ్రీమతి జె. సీత క్వీన్ మేరీ కళాశాల, ద్వితీయ జి. శ్రీరాములు, తృతీయ డి శ్రీనివాసులురెడ్డి క్రైస్తవ కళాశాల.

4 ఏకాంకిక రచన:—ప్రథమ శ్రీమతి కె. లక్ష్మి. క్వీన్ మేరీ కళాశాల ద్వితీయ యం. శివాజి. ప్రెసిడెన్సీ కళాశాల.

5. ఏకపాత్రాభినయము:— ప్రథమ వి. కె. భాస్కరరావు క్రైస్తవ కళాశాల, ద్వితీయ టి. మోహనరంగం (పచ్చియప్ప కళాశాల) తృతీయ జి. వి. సుబ్బారావు (లయోలా కళాశాల.)

(6) విచిత్రవేషధారణము: ప్రథమ బి. వి. సర్వేశ్వరరావు, ద్వితీయ ఎన్. ఎస్. నారాయణ, తృతీయ రామజోగశాస్త్రి, పి. యస్. టి. ఇన్‌స్టిట్యూటు.

(7) భావ సంగీతం. ప్రథమ.. కుమారి పరిపూర్ణ ద్వితీయ సరళ శాస్త్రసంగీతం. ప్రథమ-కుమారి అమృతం, ద్వితీయ-కుమారి పద్మిని. రామకృష్ణ మిషన్ శారదా విద్యాలయం త్యాగరాయనగరం

ఉన్నత పాఠశాలల పోటీలు

(1) వ్యాసరచన:—ప్రథమ సూర్యనారాయణ, ముత్యాలపేట హైస్కూలు. ద్వితీయ వి. రాధాకృష్ణ, తృతీయ పి. సుబ్రహ్మణ్యము టి. టి. వి. హైస్కూలు. నత్తర్థ కుమారి సరళ శారదావిద్యాలయ.

2. వక్తృత్వము:—ప్రథమ కుమారి పరిపూర్ణ (శారదా విద్యాలయము), ద్వితీయ వి. రాధాకృష్ణ (ముత్యాలపేట), తృతీయ పి. నాగయ్య హిందూ థియాలాజికలు.

ఉద్యోగుల మార్పులు

ఎస్. కృష్ణమూర్తిగారు, పల్లికుశాఖలో సూపర్నెంటు, రివెన్యూబోర్డు సివిలు సప్లయిసు అసిస్టెంటు కార్యదర్శిగ నియమింపబడిరి.

కె. నట్టాలుగారు మదరాసు సెనేటు సభ్యులుగ యూరోపియను వాణిజ్య సంఘం వారిచే ఎన్నుకొనబడిరి.

మదరాసు పెనిటెంషియరీకి అధికారేతర విజిటరుగ టి. సి. సంగప్పగారిని నియమింపమంచిరి.

ఎస్. నీలకంఠనుగారు, యుద్ధప్రచురణ శాఖ అసిస్టెంటు డైరెక్టరు 2 నెలలు సెలవొసంగబడిరి.

పి. వి. రంగరాంనాయుడుగారు కావలి జిల్లా మునసబుగ నియమింపబడిరి.

సిలారుజబ్బారు రజకుగారు అనంతపురం జిల్లాబోర్డు సభ్యులుగ నియమింపబడిరి.

శ్రీ స్వామినాథన్ ఐ. సి. ఎస్. గారిపై కేసు

(స్వకీయవిలేఖరి)

రాజమహేంద్రవరము, మార్చి 2:—

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టు బెంచి క్లర్కు కె. అచ్చుతరామయ్య గార్లమీద తేబడిన కేసులో స్పెషలు మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యారుగారు నేడు ముగ్గురుసాక్షులను విచారించిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 31 వ సాక్షిగ మదరాసు ప్యాకేకంపెనీ రాజమండ్రి సబు ఏజంటుగారను శ్రీ జి. వీరాస్వామిగారిని పరీక్షించిరి. 1941 సెప్టెంబరులో రాజమండ్రి సబుకలెక్టరుగారు రెండు ఘంటల ఎక్సటెంపోరు రులకు ఆర్డరు యిచ్చిరనియు, 162 రూపాయలకు బిల్లు సు రైల్వేరసీదును 3-10-41 తేదిని పంపితిమనియు, ఎంత ప్రయత్నించినను, ఎన్ని ఉత్తరములు వ్రాసినను, సబుకలక్టరుగారిని స్వయముగా కలుసుకొన్నను 162 రూపాయలు బిల్లు, 1½ సంవత్సరము దాటినను, వసూలు కాలేదనియు, చిట్టివిపరకు బ్రహ్మోపమతో 1943 జూన్ 30 వ తేదిని సొమ్ము వసూలయినదనియు తెల్పిరి.

క్రాసుపరీక్షలో రెండవముద్దాయి కె. అచ్చుత రామయ్యగారిమీద యదివరలో భద్రాచలము జాయింటు మేజస్ట్రేటు ఎదుట యీ సందర్భమున తేబడిన కేసులో తాము సాక్ష్యమిచ్చితిమనియు, భద్రాచలము కోర్టు వారి ఎదుట శ్రీ స్వామినాథన్ గారితో రు 162 బిల్లు విషయమై స్వయముగా మాట్లాడినట్లు చెప్పలేదనియు, చెన్నపురిలోనున్న ప్యాకేకంపెనీకి తాము వ్రాసిన ఉత్తరములలో ఎక్కడన కూడ శ్రీ స్వామినాథన్ గారితో మాట్లాడినట్లు వ్రాయలేదనియు సాక్షి చెప్పెను. స్పెషల్ డ్యూటీ సర్కిలు ఇన్‌స్పెక్టరుగారిదగ్గర స్టేటుమెంటు యిచ్చునప్పుడు ఉత్తరప్రత్యుత్తరములభయిలు చూచుకుండ సాక్ష్యమిచ్చితిమని చెప్పిరి.

రీ-ఎక్జామినేషనులో 20-1-42 తేదీగల ఇ. ఇ. ఏడును చూచామని పబ్లికుప్రాసిక్యూటరుగారు సాక్షికి సూచించిరి. ఆ ఉత్తరము ప్యాకేకంపెనీ రాజమండ్రి సబు ఏజంటు మదరాసు రిపోర్టు ఆఫీసుకు వ్రాసిన ఉత్తరము, అందు యిట్లు వ్రాయబడియున్నది. "మేము సబుకలక్టరుగారి ఆఫీసుకు తరుచు వెళ్లుచున్నాము, ఈ మధ్య రోజు వెళ్లుచున్నాము" అని ఉత్తరములో వ్రాయబడియుండెను. ఈ ఉత్తరమును జాగ్రత్తగా నదివి సబుకలక్టరు స్వామినాథన్ గారితో సాక్షి స్వయముగా మాట్లాడెనా అను ప్రశ్నకు జవాబు నిమ్మని పబ్లికు ప్రాసిక్యూటరుగారు కోరిరి. ఈ ప్రశ్న అసంగతమని రావుబహద్దరు అవసరాల రామారావుగారు నుడివిరి. పైనసూచించిన ఉత్తరమును పూర్తిగా చదివినకొని అందలి భావముఅర్థముకాదనియు, భద్రాచలము కేసులో ఒకటవముద్దాయి స్వామినాథన్ గారిని సాక్షిగా వేసుకొనిరనియు, ఆ కేసులో సమాస్తా కె. అచ్చుత రామయ్యగారిని గురించియే విచారణ జరిగెననియు, అందువలన సాక్షి స్వయముగా సబుకలక్టరు స్వామినాథన్ గారితో మాట్లాడెనా అను ప్రశ్న వేయబడలేదనియు, పబ్లికు ప్రాసిక్యూటరుగారు నుడివిరి. శ్రీ అవసరాల రామారావుగారి సూచనతో స్పెషలు మేజస్ట్రేటుగారు అంగీకరించిరి.

32 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా శ్రీ వెన్నేటి వనయ్యగారిని పరీక్షించిరి. 1940 లో తమ పినతండ్రికుమారుడు వెన్నేటి లక్ష్మీనారాయణగారు తమపై రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టులో సమ్మేళి దావా వేసెననియు, యీకోర్టులో తమకు వ్యతిరేకముగా తీర్పు యివ్వబడెననియు, ఖర్చులక్రింద వారికి 53 రూపాయలు యిచ్చుకొనమనిరనియు, 53 రూపాయలను సమాస్తా అచ్చుత రామయ్యగారికి (2 వ ముద్దాయి) యిచ్చితిమనియు, అచ్చుత రామయ్యగారు తెల్ల కాగితముమీద రసీదు యిచ్చిరనియు, సబుకలక్టరుగారు మకాములో లేరని తెలిసినదనియు, 5 లేక 6 మాసములక్రిందట ఆలమూరు మేజస్ట్రేటుగారు తమకద్దమున్న రసీదును తీసికొనిరనియు, రాజమండ్రి సబుకలక్టరుగారి నోటీసుపైని 53 రూపాయలను మళ్లీ కట్టితిమనియు శ్రీ వనమయ్యగారు తెల్పిరి.

రెండవ ముద్దాయి శ్రీ కె. అచ్చుత రామయ్యగారు వీరిని క్రాసుపరీక్ష చేసిరి. 53 రూపాయలను సబుకలక్టరు ఆఫీసు హెడ్ సమాస్తాగారికి యిచ్చినారు కాదాయని యిదుగలేదని సాక్షి చెప్పెను. అచ్చుత రామయ్యగారికి యిచ్చితిమని చెప్పెను శ్రీ వనమయ్యగారిని క్రాసుపరీక్ష చేయుచు కుట్రలో చాలామంది యున్నారని రెండవ ముద్దాయి తెలిపెను. తామిచ్చినకన్ ఫెషన్ స్టేటుమెంటులో ప్లీడరు సమాస్తా శ్రీ చిదంబరంగారిని గురించిన పేరాను చదువుకోమని రెండవముద్దాయి కోర్టువారిని కోరెను.

సమ్మేళి దావాలో వాదియగు శ్రీ వెన్నేటి లక్ష్మీనారాయణగారిని ప్రాసిక్యూషన్ పక్షమున 33 వ సాక్షిగా పరీక్షించిరి. ఈ కేసులో తమకు 53 రూపాయలు ఖర్చుల క్రింద యివ్వబడెననియు, యీ సొమ్మును ప్రతివాది కోర్టులో జమకట్టెననియు, యీ సొమ్ము తమకు అందుటకు ఎంత ప్రయత్నించినను లాభము లేకపోయెననియు, తమ వకీలు శ్రీ మైలవరపు సాంబశివరావుగారు రాజమండ్రి సబు కలక్టరుగారి ఎదుట రెండుసార్లు పిటిషనులు దాఖలు చేసిరనియు, తరువాత రామచంద్రపురం ప్లీడరుగారను శ్రీ బాలాంత్రపు వెంకటకృష్ణారావుగారిని తమ ప్లీడరుగా పెట్టుకొంటిమనియు, శ్రీ కృష్ణారావుగారు యీ 53 రూపాయలు సరించి జిల్లా కలక్టరుగారికి విజ్ఞప్తి చేయగా ఉత్తరము పంపిరనియు, రాజమండ్రి సబుకలక్టరుగారిని రామచంద్రపురము మకాములో కలుసుకొంటిమనియు రెండు మూడు నెలలలో సొమ్మును యిచ్చివేసెదనని చెప్పెననియు సాక్షి చెప్పెను.

సాక్షి ప్లీడరు కృష్ణారావుగారు జిల్లాకలక్టరుగారికి పంపిన ఉత్తరము కనిపించుటలేదని పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెల్పిరి.

సబుకలక్టరుగారి ఎదుట శ్రీ మైలవరపు సాంబశివరావుగారు దాఖలుచేసిన పిటిషనులను చూచుటకు అనుజ్ఞ నిమ్మని శ్రీ అవసరాల రామారావుగారు కోర్టువారిని కోరిరి. ఈ పిటిషనులు కన్పించుటలేదని పబ్లికు ప్రాసిక్యూటరుగారు తెల్పిరి. ఈపిటిషనులు కనిపించుటలేదు గనుక సాక్షిని క్రాసుపరీక్షచేయరని శ్రీ అవసరాల రామారావుగారు నుడివిరి.

అంతటితో నేటి విచారణ ముగిసెను.

భా. వాణిజ్య సంఘముల ఫెడరేషను

శ్రీ కస్తూరిబాయి సంతాప తీర్మానం

న్యూఢిల్లీ, మార్చి 4:—

భారత వాణిజ్యసంఘముల ఫెడరేషను వార్షిక సమావేశం నేడు దయంకుమార రాజా, ముత్తయ్యచెట్టిగారి అధ్యక్షతను జరిగింది. అధ్యక్షోపన్యాసానికి ముందు శ్రీ ముత్తయ్యచెట్టిగారు శ్రీమతి కస్తూరిబాయి గారి నిర్యాణాన్ని గురించి ముచ్చటిస్తూ, భారత మహిళాత్వమామెలో మూర్తీభవించిందనీ, తరతరాలవారు ఆమెను సంస్మరించగలరనీ ప్రస్తుతించారు. పిమ్మట కుమార రాజాగారు సంతాపతీర్మానాన్ని ప్రతిపాదించగా, వారు ఆమోదించారు.

పంజాబు అసెంబ్లీ సంతాపము

లాహోరు, మార్చి 3.—

నేడు ప్రారంభమైన పంజాబు ఎసెంబ్లీ బడ్జెటు సమావేశములో శ్రీమతి కస్తూరిబాయ్ గాంధి నిర్యాణము విషయమై ప్రస్తావన జరిగెను.

గాంధి సతీసుగుణగణములను ప్రశంసించిన ప్రతిపక్షకర్గ నాయకుడు దెలిబుచ్చిన భావములతో ప్రధాని ఏకీభవించి, గాంధిగారికిని, వారి కుటుంబమునందలి యితరులకును సానుభూతి తెలియజేసెను. (అ. ప్రె.)

ఇన్‌కంటాక్సు సవరణ బిల్లు

సెలెక్టుకమిటికి అంపవలెను సూచన అంగీకరింపబడెను

న్యూఢిల్లీ, మార్చి 3:—

బడ్జెటు ఉపన్యాసంలో తాను కూడించిన సూచనకు అనుగుణంగా ఇన్‌కంటాక్సు చట్టమును సవరించు బిల్లును సెలెక్టుకమిటి విచారణ కంపవలెనని ఆర్థిక సభ్యుడు ఉపపాదించెను. ఇదివరకు శాసనంలోవున్న లోపాలను సవరించుటానికి కూడా ఈ బిల్లులో కొన్ని సవరణలు చేయబడెను.

కొంతచర్చ జరిగినపిమ్మట సభ్యులవిమర్శలకు ఆర్థికసభ్యుడు సమాధానం చెప్పుతూ, ఆదాయపుపన్నును ముందుగా చెల్లించినవారికి నూటికి రెండుచొప్పున కంటె ఎక్కువ వడ్డీయివ్వటానికి వీలులేదన్నారు. తక్కువమొత్తం చెల్లించువారికి విధింపబడు అపరాధపు వడ్డీ రేటును నూటికి 6 కంటె తగ్గించటానికి వీలులేదన్నారు. ఈ విధంగా వాయిదా కంటె ముందుగా చెల్లించబడు మొత్తంవల్ల రు 50 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. చలామణిలో తగ్గించటానికి అవలంభించిన మొత్తం కార్యవిధానంవల్ల రు 100 కోట్లు ఆదాయం వస్తుందన్నారు. బిల్లు ఆమోదించబడెను.

ఫ్యాక్టరీల చట్టంలో కొన్ని లోపాలను సవరించటానికై డాక్టరు అంబేద్కరుగారు ఒక సవరణబిల్లు నుపపాదించిరి.

సంస్థానాల చట్టం

లండను, మార్చి 3:—

చిన్న సంస్థానాలను పెద్దసంస్థానాలతో కలుపుటకుగాను ప్రతిపాదింపబడిన చట్టము నేడు కామన్సుసభలో చర్చింపబడు, చుండగా, భారతమంత్రి ఎమెరీగారొక సవరణను ప్రతిపాదించిరి.

ఈ చట్టము, గత ఆగస్టు 25 వ తేదీన గుజరాతు కాక పశ్చిమ సంస్థానముల ఏజన్సీలో నున్న సంస్థానములకు మాత్రమే వర్తించునని ఎమెరీగారి సవరణ తెలుపుచున్నది.

పంజాబు డెటెన్యూల విడుదల

అసెంబ్లీలో ప్రశ్నలకు ప్రధానిజవాబు

లాహోరు, మార్చి 3:—

ఆరోగ్యం సరిగ్గా లేనందువల్ల ఏడుగురు శాసనసభ్యులను ఈ మధ్యన వదలిపెట్టినామనీ, మరి ముగ్గురు సభ్యులు చికిత్సనందుతున్నారనీ, వారివ్యాధులు తీవ్రమైనవి గానవనీ ప్రధాని పార్గ్లు మెంటరీ సెక్రటరీకి పంజాబు అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పాడు. మిగతావారి ఆరోగ్యం సంతృప్తికరంగానే వున్నదని ఎందుతున్నామని, వారినిగూర్చి వేరే రిపోర్టు లేమీ తెప్పించలేదనీ చెప్పారు.

శాసనోల్లంఘంలో నిర్బంధింపబడిన డిటెన్యూలు సెలకు 8 వుత్తరాలు వ్రాయవచ్చు. 16 అందుకోవచ్చు. రెండు ఇంటర్వ్యూలు, 5 పుస్తకాలుగూడా ఇస్తారు. వ్యాయామ క్రీడలన్నిటికీ ఏర్పాట్లుచేశాడు. సెలకు పదిరూపాయలు తెప్పించుకోవచ్చు. సుస్తీగా వున్నప్పుడు పప్లూ వగైరాలు తెప్పించుకోవటానికి అభ్యంతరం లేదు. సెక్యూరిటీ ఖైదీలు 16 వుత్తరాలు వ్రాయవచ్చు. ఎన్ని వుత్తరాలైనా అందుకోవచ్చు.

ఉపప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ శాసనోల్లంఘన చర్యలఎడ వెనుకటి గుణాన్ని మార్చుకుంటే తప్ప-ఇప్పుడే విడుదలైన సభ్యులు ఆరోగ్యం సరికాగానే తిరిగి జైలులకు పోవలసివుంటుందని చెప్పాడు.

ప్రశ్నల కాలానంతరం పండిత భగవత్ రాంశర్మ (కాంగ్రెసు) గారు బయటవున్న కాంగ్రెసు సభ్యుడు అసెంబ్లీకి హాజరుగాకుండా ప్రభుత్వం పెడుతూన్న ఆటంకాల సందర్భంలో ప్రివిలేజి తీర్మానం ప్రతిపాదించటానికి అనుమతిగోరగా ప్రతి సభ్యుడికి సభకు హాజరుగావటానికి హక్కువున్నదనీ యీవిషయం పూర్తిగా పరిశీలించక తమ నిర్ణయాన్నిస్తామన్నారు.

సుభాశ్చంద్రబోసు కేసు మళ్లీ వాయిదా!

కలకత్తా, మార్చి 3:—

కలకత్తా అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఎదుట భా. ర. సి. క్రింద కేసు జరుగుతూవుండగా సుభాశ్చంద్రబోసు తప్పించుకుపోయాడు. దానిపై ఆయన ఆస్తి అట్టాచ్‌మెంటు వారంటు జారీచేయబడింది. ఆ కేసు మళ్లీ అడిషనల్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు అహ్మగారి ఎదుట విచారణకు వచ్చింది.

సుభాశ్చంద్రబోసు మహమ్మదాలీ పార్కులో 1940 ఏప్రిల్ మాసంలో ఆక్షేపణీయమైన వుపన్యాసం చేశారనీ 'ప్రశయాంతం' అనే పత్రికను ఫార్వర్డు బ్లాకులో సంపాదకీయం వ్రాశాడనీ ఆయనపై ఆరోపణ.

బోసుగారిపై వేసిన సివిల్ దావా ఈస్టర్ సెలవలదాకా హైకోర్టులో పరిష్కారం కాదనీ, అందువల్ల మళ్లీ కేసును వాయిదా వేయవలసిందనీ పబ్లిక్ ప్రాసిక్యూటరు కోరినమీదట 1944 జూన్ 20 వ తేదీ దాకా కేసును మేజస్ట్రేటు వాయిదా వేశారు.

కాగితం రేషనింగు

అనులుజరుపవ భారతప్రభుత్వపు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 2:—

కాగితం రేషనింగును అమలు పరచుట భారత ప్రభుత్వం నిశ్చయించినదని వారికు తెలుస్తున్నది. దేశంలో కాగితంసప్లయి తక్కువగానుండుటవల్ల ప్రజలు కాగితమును జాగ్రత్తగా వాడాలని ప్రచారంకూడా సాగించుటకు ప్రభుత్వం నిశ్చయించి యున్నదనియు తెలియవచ్చుచున్నది. వార్తాపత్రికల కాగితమునకు యిప్పటికే రేషనింగుయున్నది. విద్యాసంస్థలకు సివిలియనుల అవసరాలకు కాగితం దొరకడం చాలా యిబ్బందిగా నుండుటచేత యిపుడు రేషనింగు పద్ధతి అమలు పెట్టుటకు ప్రభుత్వం తలపెట్టియున్నది. పేపరు కంట్రోలు ఉద్యోగిని కేంద్రప్రభుత్వం నియమించి కాగితపు వర్తకులతో ఆలోచనచేసి రేషనింగు స్కీమును ప్రభుత్వం అమలు పరచును. సివిలు సప్లయిశాఖ కార్యదర్శి హైదరీగారు కాగితం రేషనింగు విషయమై కాగితం వర్తకులతో గతవారం చర్చలు జరిపిరి. వారు కలకత్తాలో వార్తాపత్రికల కాగితపు సలహాసంఘం నిమిత్తం తాంబూలం 19 వ తేదీని కలకత్తాకు వెళ్లి, అక్కడి వర్తకులతోకూడా యీ విషయమునుగూర్చి చర్చింపగలరు.

స్వ. వి.

సెంట్రల్ జెయిలునుండి పరారీ

అజ్మీర్, మార్చి 3:—

అజ్మీరు సెంట్రలు జెయిలులో సెక్యూరిటీ ఖైదీలుగ నుంచబడిన జ్వాలాప్రసాద్ శర్మ, రఘురాజ్ సింగ్ అను వారిద్దరును 27 - 28 తేదీ రాత్రి జెయిలునుండి తప్పించుకొని పారిపోయిరి. ఎంత వెదకినను పట్టబడలేదు. పిరుధయులు ఇదివరకు కొన్ని కుట్రకేసులలో చాలకాలము కారాగార శిక్షల ననుభవించియుండిరి. (అ. ప్రె.)

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివారు స్వచ్ఛముగావిందురు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను. పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములపల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును చీముకారుటకూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు ధర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు:—అప్పా అండు కంపెనీ, 286, బైనాబజారోడ్డు, మద్రాసు.

పునర్యౌవనం పొందేదెట్లా?



రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించు వన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 1(2-56)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు:అప్పాఅండ్ కో., బైనాబజారు, మద్రాసు.

మితవ్యయమునకు సూచనలు



- 501 బిళ్ల నతుగదీయగా మిగిలిన చిన్నముక్కను పారవేయక క్రొత్తబిళ్లకు దాని నతుకుము.
- పాకీగా నుండుటకు, 501 స్పెషల్ సబ్బును సర్వదా బట్టలు గుడ్డపైగాని, తీగెతొట్టెలో గాని యుంచుము.
- 501 స్పెషల్‌తో నుతుకుటకు ముందు మురికిని వదల్చుటకు బట్టలను వెచ్చనీటిలో నాన పెట్టుము.
- అదేపనిగా 501 స్పెషల్‌ను గట్టిగా నతుగదీసి వ్యర్థపరుచకుము.

A TATA PRODUCT

టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మద్రాసు - సికింద్రాబాదు.

తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం & బొంబాయి

FS. 4182

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

హెడ్ ఆఫీసు: బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

నేలం.

శతమూలికాదివేహ్యాదులు & లోహ భస్మకేసరీందూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును. ఆంధ్ర దేశమంతటా మార్కెటులు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరాజైవద్యశాల, తాళ్లరేవు, తూర్పుగోదావరి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras